

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

ప్రజల సొమ్ము దోచుకొని దాచుకొనే అలవాటు నాకు లేదు. నన్ను అక్రమంగా అరెస్టు చేశారు. 19 రోజులుగా రాజమండ్రి జైల్లో నిర్బంధించారు. స్కిల్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్ట్ చేశారు. 45 ఏళ్ల నుంచి ప్రజా సేవ కోసమే రాజకీయాల్లో ఉన్నాను. స్కిల్ కేసులో అక్రమాలు నిరూపించలేకపోతున్నారు. ప్రజల సొమ్ము ఎవరి అకౌంట్‌లో పడిందో ఎందుకు చెప్పడంలేదు?. ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా న్యాయమే గెలుస్తోంది.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


సుప్రీంలో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ అక్టోబర్ 3కు వాయిదా 3

అత్యాచారాలు, హత్యలపై ఎందుకు స్పందించడం లేదు? జగన్ ప్రభుత్వంపై పవన్ కల్యాణ్ మండిపాటు 3

నిన్ను భరించలేం జగన్‌రెడ్డీ: కళావెంకట్రావు 6


## 45 ఏళ్లలో ఎన్నో కేసులు పెట్టారు...

# ఒక్కటైనా నిరూపించారా?

ప్రశ్నించిన నారా భువనేశ్వరి

- స్కిల్ కేసులో చంద్రబాబు అరెస్టుకు ఒక్క ఆధారమూ చూపలేదు
- అక్రమ అరెస్టుపై నిరసనలు చేస్తే హత్యాయత్నం కేసులా?
- కొవ్వొత్తుల ర్యాలీ చేసినా మహిళలను ఈడ్చుకువెళ్లి అరెస్టు చేస్తున్నారు
- ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం ఆగదు
- సీతానగరం నిరసన దీక్షలో సేవ్ డెమొక్రసీ.. సేవ్ ఆంధ్రప్రదేశ్... సత్యమేవ జయతే అంటూ నినదించిన భువనమ్మ

2



## నిరసన అంటేనే

# గజగజ!



చంద్రబాబు కుటుంబానికి సంఘీభావం తెలిపేందుకు వచ్చేవారిని అడ్డుకునేందుకు రాజమహేంద్రవరంలోని లోకేష్ క్యాంప్ సైట్ వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన కంచె.

- నీడను చూసి వణుకుతున్న జగన్‌రెడ్డి
- రోడ్డెక్కితే అరెస్టులు, నోరెత్తితే నిర్బంధం
- పోలీసులతో రాజ్యం నడిపిస్తున్న సీఎం

అమరావతి: నిరసనలు అంటేనే జగన్‌రెడ్డి ప్రభుత్వం గడగడలాడుతోంది. ప్రజా వ్యతిరేకతకు భయపడి సాక్షాత్తూ ముఖ్యమంత్రే ఎక్కడకు వెళ్లినా పరదాల మాటున వెళుతూ జనంపై మాత్రం ఉక్కు పాదం మోపుతున్నారు. నీడను చూసి కూడా భయ పడేలా వ్యవహరిస్తున్న జగన్‌రెడ్డి రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పోలీసు రాజ్యం నడిపిస్తున్నారు. రోడ్డెక్కితే అరెస్టులు, నోరెత్తితే నిర్బంధం అనేలా అణిచివేతకు పాల్పడుతున్నారు. ప్రతిపక్ష నేతల ఇళ్ల పైకి దాడులు, విపక్ష పార్టీల కార్యాలయాల మీద విధ్వంసాలు జరిగినా పోలీసులు మాత్రం ప్రత్యర్థి పార్టీల నాయకుల మీదనే కేసులు పెడుతున్నారు. వైసీపీ మూకల దాడుల్లో తలలు పగిలిన బాధితుల పైనే హత్యాయత్నం కేసులు నమోదు చేస్తున్నారు.

- మిగతా 2లో..

## ఉండవల్లీ.. ఊసరవెల్లిలా ఎందుకు మారావ్!

టీడీపీ సీనియర్ నేత అయ్యన్న పాత్రుడు విమర్శ

5

## ముందు అరెస్ట్.. తరువాత సాక్ష్యాల కోసం పరుగులు

చంద్రబాబు అరెస్ట్‌లో సీఐడీ తీరుపై వర్ల రామయ్య విమర్శ

6

కార్యరూపం దాల్చని ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్ట్ పై

# కట్టుకథలు అల్లుతున్న జగన్‌రెడ్డి సర్కార్

అసలు వేయని రోడ్డులో రూ.2,400 కోట్ల లబ్ధి జరిగిందనడం కుట్రలో భాగంగా చేస్తున్న దుష్ప్రచారమే

సీఐడీవి కేవలం రాజకీయ ప్రేరేపిత ఆరోపణలు మాత్రమే ❑ వాస్తవాలు వివరించిన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



4,5

# 45 ఏళ్లలో ఎన్నో కేసులు పెట్టారు... ఒక్కటైనా నిరూపించారా?

## ప్రశ్నించిన నారా భువనేశ్వరి



రాజానగరం/సీతానగరం: స్కిల్ డెవలెప్మెంట్ కేసులో అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేశారు గానీ.... ఇప్పటికీ ఒక్క ఆధారమూ చూపించలేదని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. రూ.371కోట్లు దారి మళ్లించారని చెప్తున్నారని, కానీ అ డబ్బులు అసలు ఎక్కడికి వెళ్లాయో నిరూపించడం లేదన్నారు. ఏ కేసులో అయినా ఆధారం చూపి అరెస్టు చేస్తారని.. కానీ స్కిల్ కేసులో ఆధారాలు లేకుండా అరెస్టు చేసి... ఇప్పుడు డబ్బులు ఎక్కడి వెళ్లాయని విచారిస్తున్నారని అన్నారు. ఇలాంటి విచిత్రాన్ని ఎవరూ ఎప్పుడూ చూసి ఉండరన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం, సీతానగరంలో చంద్రబాబు నాయుడు అక్రమఅరెస్టును నిరసిస్తూ చేపట్టిన నిరసన దీక్షలో భువనేశ్వరి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ "చంద్రబాబు ప్రజల సొమ్మేమీ దోచుకోలేదు.. అయినా జైల్లో నిర్బంధించారు. ఆయన కోసం మీరందరూ పోరాటానికి వచ్చారు. ప్రజల మనిషిని జైల్లో వేసి 19 రోజులైంది.. ఏం తప్పు చేశారో ఒక్కటన్నా నిరూపించారా? చంద్రబాబు వేసిన ప్రశ్నలకు సీఐడీనే సమాధానం చెప్పలేకపోయిందని భువనేశ్వరి విమర్శించారు.

### ప్రజల కోసమే చంద్రబాబు పని చేశారు

45ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో చంద్రబాబుపై ఎన్నో కేసులు పెట్టారు, ఏ ఒక్కటైనా నిరూపించగలిగారా? సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉండి ప్రజల కోసమే చంద్రబాబు పని చేశారు. ఆయన ఊపిరి, ఆలోచనలో ఉంది ప్రజలే. ప్రజలకు ఏం చేస్తే మంచి జరుగుతుందో, రాష్ట్రం ఎలా అభివృద్ధి చేయాలి అని నిత్యం ఆలోచిస్తారు. యువతకు ఉద్యోగాలు రావాలంటే రాష్ట్రానికి ఏ పరిశ్రమ తీసుకొద్దామా అని ఆలోచిస్తారు. స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్ల ద్వారా 2లక్షల మందికిపైగా యువతకు శిక్షణ ఇచ్చారు.

ఈ శిక్షణ ద్వారా ఉద్యోగాలు పొంది లక్షల్లో జీతాలు తీసుకుంటూ కొందరు సీఈఓ స్థాయికి ఎదిగారు. పాడేరు లాంటి ఏజెన్సీ ప్రాంతాల్లో నూ స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేశారు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబుపై ఎన్నో కేసులు పెట్టారు..ఇప్పటికీ ఒక్క కేసు కూడా నిరూపించలేదు. ప్రజలు.. ప్రజలు అని అంటూ అయన కుటుంబాన్ని కూడా పట్టించుకోరు. ప్రజల గురించే అయన ఆలోచిస్తుంటారని భువనేశ్వరి చెప్పారు.

బీఏ చదివిన నాకు హెరిటేజ్ కంపెనీ అప్పగించారు. 3నెలల్లోనే పరిశ్రమను నడిపించే స్థాయికి వెళ్లాను. ఎప్పుడూ బయటకురాని మహిళలు చంద్రబాబుకు మద్ధతుగా వస్తున్నారు. గర్వంగా ఉంది. తమకు అండగా చంద్రబాబు ఉన్నారన్న నమ్మకం మహిళల్లో ఉంది. సీఎంగా ఉన్న సమయంలో పలుసార్లు చంద్రబాబుతో ప్రోటోకాల్ కార్యక్రమాలకు వెళ్లేదాన్ని.. రోడ్లపై చిన్న పాటి గుంతలు ఉన్నా వెంటనే అక్కడి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేవారు.తాను వెళుతున్న దారిలో వీధి లైట్లు సరిగా లేకపోయినా అధికారులకు అప్పటికప్పుడు ఫోన్ చేసి ప్రశ్నించేవారు. వీధి లైట్లు వెలుగుతున్నాయా లేదా అని యాప్ ద్వారా రోజూ పరిశీలించేవారు. ఎక్కడ బల్బు వెలగకపోయినా ఎందుకు వెలగడంలేదని అధికారులను నిలదీసేవారు. అంత బాధ్యతగా ఉండే మనిషిని జైల్లో పెడితే ఏం సంతోషం వస్తుందో వారికే తెలియాలని భువనేశ్వరి అన్నారు.



### నిరసన తెలిపే హక్కు ప్రజలకు లేదా?

టీడీపీ కార్యకర్తలు చంద్రబాబు బిడ్డల్లాంటి వాళ్లు. కుటుంబ పెద్దను హింసించి జైల్లో పెడితే బిడ్డలు ఊరుకుంటారా.? నిరసనలు తెలిపితే హత్యాయత్నం కేసులు పెడుతున్నారు. శాంతియుతంగా జరిగే నిరసనలపై పోలీసులు దాడులు చేస్తూ మహిళలను కూడా వ్యానుల్లో ఎక్కించి పోలీస్‌స్టేషన్లో పెడుతున్నారు. నిరసన తెలిపే హక్కు ప్రజలకు లేదా?

నేను కూడా ఒక స్త్రీనే... ఈ ఘటనలు నేను మర్చిపోను. నాపైనా రకరకాల మాటలతో దాడి చేశారు. అయినా భయపడలేదు. పనిలేని వాళ్లు ఏమైనా అంటారు. అలాంటివి పట్టించుకోవాల్సిన అవసరంలేదు. సృష్టికి ఆడదే మూలమన్న విషయం వారు మర్చి పోతున్నారు. అన్నివర్గాల వారు వచ్చి చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నారు. మీ పోరాటాన్ని మేము మర్చిపోలేమని భువనేశ్వరి అన్నారు.

### పోలీసులకు వారి విధులు తెలియవా?

యువత భవిష్యత్తు కోసం యువగళంను లోకేష్ ప్రారంభించారు. లోకేష్‌ను మాట్లాడనివ్వకుండా ఈ ప్రభుత్వం మైక్ లు, సౌండ్ వాహనాలు, నిలబడేందుకు తెచ్చుకున్న కుర్చీ కూడా ఎత్తుకెళ్లింది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం పాదయాత్ర ఆగదు. చేయీ, చేయీ కలిపి చంద్రబాబుకు మద్దతుగా ఉందాం. మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మికి 70 ఏళ్లు.. అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉంటే ఆమెపై హత్యాయత్నం కేసు పెట్టారు. ఈ కేసులో ఏమైనా అర్థం ఉందా? ఆమె హత్యాయత్నం చేస్తారా.? కుప్పంలో కూడా శాంతియుతంగా నిరసనలు చేస్తున్న వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు, పోలీసులకు వారి విధులు తెలియవా.... ప్రభుత్వం ఏది చెప్తే అది చేస్తున్నారు. రాష్ట్రం, మీ జీవితాల గురించి, భవిష్యత్ గురించి ఆలోచించండి. భయపడకుండా అందరూ ముందు కొచ్చి ఓటేయాలి.. ధైర్యంతో మీరంతాముందుకు సాగితే ప్రభుత్వం ఏమీ చేయలేదు.

సేవ్ ఆంధ్రప్రదేశ్... సేవ్ డెమొక్రసీ.. సత్యమేవ జయతే" అని భువనేశ్వరి నినదించారు.

# నిరసన అంటేనే గజగజ!

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపించి మూడు వారాలు కావొస్తున్నా ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ 30 అమలు చేస్తున్నారు. టీడీపీ నేతలు ఎవరైనా చిన్న ప్రదర్శన చేస్తున్నారంటే వందల మంది పోలీసుల్ని పంపిస్తున్నారు. గుడికి వెళ్లి పూజలు చేస్తామంటే అడ్డుకుంటున్నారు. ఎవరైనా రాజమహేంద్రవరం వెళ్లి అక్కడే ఉంటున్న చంద్రబాబు కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలపాలనుకుంటున్నా అడ్డుకుంటున్నారు. శాంతియుతంగా నిరాహార దీక్షలు చేస్తున్న వారిపై హత్యాయత్నం కేసులు పెడుతున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాల పరిశీలనకు వెళ్లాలనుకుంటే నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారు. రాజమహేంద్రవరంలో లోకేష్‌కు సంబంధించిన ప్రత్యేక క్యాంపు సైట్ వద్ద ఏపీ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. పోలీసుల చర్యలతో తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెల్లురు నుంచి టీడీపీ నేత పసుపులేటి సుధాకర్, ఆయన బృందం రాజమహేంద్రవరంలోని క్యాంపు సైటులో ఉన్న నారా భువనేశ్వరి, బ్రాహ్మణిలను కలిసి సంఘీభావం తెలిపేందుకు బుధవారం రాగా.. పోలీసులు క్యాంపు లోపలికి అనుమతించలేదు. భువనేశ్వరి.. బ్రాహ్మణిలను కలిసి సంఘీభావం చెప్పడానికి వీల్లేదని పోలీసులు ఆంక్షలు పెట్టారు. దీంతో పోలీసులు, టీడీపీ నేతలకు మధ్య ఘర్షణ నెలకొంది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు కావాలనే లేనిపోని ఆంక్షలు పెడతున్నారని పోలీసులకు వ్యతిరేకంగా టీడీపీ నేతలు నినాదాలు చేశారు.

వైసీపీ ప్రభుత్వం చేతిలో పావుల మాదిరిగా పోలీసులు వ్యవహరిస్తున్నారని టీడీపీ క్యాడర్ మండిపడుతోంది. ప్రత్యేక క్యాంప్‌కు ఎదురుగా కూర్చుని కొంతమంది నేతలు ఆందోళనకు దిగారు. కొందరు నేతలు మాత్రం పోలీసులు అడ్డం పెట్టిన తాళ్లను తొలగించుకుని క్యాంప్ సైట్ వద్దకు వెళ్లారు. ఇదొక్కటే కాదు.. ఇటీవల హైదరాబాద్ ఐటీ ఉద్యోగులు భువనేశ్వరికి సంఘీభావం చెప్పేందుకు రాజమహేంద్రవరం వెళ్లాలనుకుంటే రాష్ట్ర సరిహద్దుల్లో రోడ్లన్నీ మూసేసి వందల మంది పోలీసుల్ని దింపడం జగన్ రెడ్డి భయానికి ప్రత్యక్ష సాక్ష్యంగా చెప్పుకోవచ్చు. తన కనుసన్నలతో నడుపుతున్న పోలీస్ వ్యవస్థను తెలంగాణ -ఆంధ్రా సరిహద్దు ప్రాంతాల్లో మోహరించి ఛలో రాజమండ్రి కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి జగన్ ప్రయత్నించడం వైసీపీ ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనంగా నిలిచింది. ఐటీ ఉద్యోగులను ఏపీ పోలీస్ వ్యవస్థ అడ్డుకున్న తీరు చూస్తుంటే జగన్ ఇక రానున్న కాలంలో నిజంగా ఏపీకి రావాలంటే వీసా -పాస్ పోర్ట్ తప్పనిసరి చేస్తారేమో అన్న సందేహం ప్రతి ఒక్కరి మనస్సులో మెదులుతోంది. చంద్రబాబు అరెస్టుపై సామాన్యుల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పి పుచ్చడానికి వారిని రోడ్ల మీదకి రావటానికి కూడా ప్రభుత్వం అనుమతించటం లేదు. వీలైనంత వరకూ అణిచివేతకు ప్రయత్నిస్తున్నారు. శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న వారిపైనా హత్యాయత్నం కేసులు పెట్టి నిలువరిచే ప్రయత్నం చేయడం పిచ్చితనంగా మారుతోంది. చివరికి సముద్ర తీరంలో చంద్రబాబు సైకత శిల్పం రూపొందించిన వారిపైనా కేసులు పెట్టే దుస్థితికి దిగజారిపోయారు.

రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులను కాలరాపి ప్రజల్ని భయపెట్టి, తొక్కేసి ఉంచుకుందామనుకంటే.. అంత కంటే మూర్ఖత్వం ఉండదు. మనది ప్రజాస్వామ్యం. ప్రజల్ని అంత తక్కువ అంచనా వేయకూడదు. ప్రత్యర్థిని ఎంతగా నిర్బంధించి ఎన్నికలకు వెళ్తే ప్రజల్లో అంతకు మించిన సానుభూతి వస్తుంది. చరిత్ర చెప్పిన సత్యం ఇదే. చంద్రబాబును అరెస్ట్ చేసి నిరసనలపై పోలీసులతో అణిచివేతకు దిగితే అది ఓటమికి భయపడుతున్నట్లే అవుతుంది. ఏపీలో ఇప్పుడు అదే కనిపిస్తోంది.

తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుపై వాస్తవాలు వివరించేలా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ అట్లూరి నారాయణ రావు ఆధ్వర్యంలో తయారు చేసిన పాటను బుధవారం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు రిలీజ్ చేశారు. తెదేపా శాసన సభాపక్షం సమావేశంలో పాటను ఆవిష్కరిస్తూ... చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుపై ప్రజలకు వాస్తవాలు వివరించేలా ఈ పాట ఉందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అచ్చెన్నాయుడుతో పాటు యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, టీడి జనార్ధన్, పంచుమర్తి అనురాధ, షరీఫ్, నిమ్మల రామానాయుడు, గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనగాని సత్యప్రసాద్, ఏలూరి సాంబశివరావు, ఉండి రామరాజు, ఉండవల్లి శ్రీదేవి, బీద రవిచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం



## ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో హైకోర్టులో లోకేష్ ముందస్తు బెయిల్ పిటిషన్

అమరావతి: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు ఎలైన్‌మెంట్ వ్యవహారంపై గతేడాది నమోదుచేసిన కేసులో లోకేష్ పేరును తాజాగా సీఐడీ చేర్చింది. ఈ మేరకు విజయవాడలోని ఏసీబీ న్యాయస్థానంలో సీఐడీ అధికారులు మంగళవారం మెమో సమర్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఏ1 గా ఉన్న ఈ కేసులో ఏ 14గా లోకేశ్ ను పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆయన హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ కేసులో అరెస్టై ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండులో ఉన్న తెదేపా అధినేత చంద్రబాబుపై ఇటీవలే ఇన్నర్ రింగ్‌రోడ్డు ఎలైన్‌మెంట్ కేసులో సీఐడీ అధికారులు పీటీ వారంట్ దాఖలుచేశారు. దానిపై విచారణ ఇంకా పెండింగ్‌లోనే ఉంది.ఈదశలో అదే కేసులో ఇప్పుడు లోకేశ్‌నూ నిందితుడిగాచేర్చారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో యువగళం పాదయాత్రను తాత్కాలికంగా నిలిపేసిన లోకేశ్. ఈ యాత్రను ఆగినచోటి నుంచే ఈనెల 29న మళ్లీ మొదలుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో గతేడాది నమోదైన ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో ఇప్పటికిప్పుడు లోకేశ్‌ను నిందితుడిగా చేర్చడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఒక దాని తర్వాత ఒకటీ అన్నట్లుగా అక్రమ కేసులన్నింటినీ తెరపైకి తీసుకొచ్చి వాటిని చంద్రబాబు, లోకేశ్‌ల మెడకు చుట్టడమే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం కుట్రలకు తెరలేపిందని తెదేపా ఆరోపిస్తోంది.

## చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై విచారణ అక్టోబర్ 4కు వాయిదా వేసిన ఏసీబీ కోర్టు

విజయవాడ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ కోసం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విజయవాడ ఏసీబీ కోర్టులో దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై విచారణ అక్టోబర్ 4వ తేదీకి వాయిదా పడింది. ఇదే కేసులో చంద్రబాబును మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను కూడా ఏసీబీ కోర్టు అక్టోబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. రెండు పిటిషన్లపై ఒకే సారి వాదనలు వింటామని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి చెప్పారు. వాదనలు విన్న తరువాత ఒకేసారి ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. అమరావతి ఇన్నర్ రింగురోడ్డు, ఫైబర్ నెట్ కేసుల్లో చంద్రబాబుపై సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్లపై కూడా విచారణను అదే రోజుకు వాయిదా వేశారు.

## సుప్రీంలో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై

# విచారణ అక్టోబర్ 3కు వాయిదా



న్యూఢిల్లీ: తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ఎస్ఎల్‌పీపై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది. క్వాష్ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు అక్టోబరు 3వ తేదీకి వాయిదా వేసింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17 ఏ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని చంద్రబాబు ఎస్ఎల్‌పీ దాఖలు చేశారు. ఈ విషయమై చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ గత శుక్రవారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును సవాలు చేస్తూ చంద్రబాబు శనివారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

తొలుత చంద్రబాబు పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి విముఖత వ్యక్తం చేశారు. నాట్ బిఫోర్ మీ అంటూ కేసు విచారణ నుంచి తప్పుకున్నారు. దీంతో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను సీజేఐ ముందు చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా మళ్లీ మెన్షన్ చేశారు. తక్షణమే లిస్టింగ్ చేయాలని కోరారు. చంద్రబాబు బెయిల్ కోరుకుంటున్నారా? అని ఈ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. తాము బెయిల్ కోరుకోవడం లేదని లూథ్రా తెలిపారు.

త్వరగా లిస్ట్ చేయాలన్నది మా మొదటి అభ్యర్థన. మధ్యంతర ఉపశమనం కలిగించాలని రెండో అభ్యర్థన. 17ఏ అనేది కేసు మూలాల నుంచి చర్చించాల్సిన అంశం. ఎఫ్ఐఆర్ ప్రకారం చంద్రబాబును కస్టడీలో పెట్టకూడదనటు వంటి కేసు ఇది. మేము బెయిల్ కోరుకోవడం లేదు. ట్రయల్ కోర్టు జడ్జిని సంయమనం పాటించాలని చెప్పలేం. జెడ్ కేటగిరీ, ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ ఉన్న వ్యక్తిని ఇలా ట్రీట్ చేస్తారా? ఇది పూర్తిగా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయం అని లూథ్రా పేర్కొన్నారు.

# అత్యాచారాలు, హత్యలపై ఎందుకు స్పందించడం లేదు?

## జగన్ ప్రభుత్వంపై పవన్ కల్యాణ్ మండిపాటు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఆడబిడ్డల అదృశ్యం గురించి గతంలో తాను మాట్లాడగానే హాహాకారాలు చేసిన పాలకపక్షం, మహిళా కమిషన్ రాష్ట్రంలో నమోదవుతున్న అత్యాచారాలు, హత్యలపై ఎందుకు మౌనంగా ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఆడబిడ్డలపై సాగుతున్న దురాగతాల గురించి స్పందించాల్సిన బాధ్యత లేదా? అంటూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలో జరుగుతోన్న అత్యాచారాలు, హత్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లాలో ఓ ఇంటర్ విద్యార్థిని దారుణ హత్యకు గురైతే ముఖ్యమంత్రి లేదా హోం శాఖ లేదా మహిళా కమిషన్ స్పందించలేదని మండిపడ్డారు. అనుమానాస్పద మృతి అంటూ పోలీసులు ఈ కేసు తీవ్రతను తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నారని అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. బాలిక తల్లిదండ్రుల ఆవేదనను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. విజయనగరం జిల్లా లోతుగెడ్డలో దళిత బాలికపై సామూహిక అత్యాచారం ఘటన కలిచివేసిందన్నారు. మైనర్లే ఈ ఘాతుకానికి పాల్పడ్డారంటే రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణ, శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో అర్థమవుతోందన్నారు. ఏపీలో ఆడబిడ్డలకు రక్షణ కరవైందన్నది వాస్తవమని, మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించడం లేదని, పోలీసుల చేతులు కట్టేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశ చట్టాలు చేశాం, దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్న పాలకులు కేవలం ప్రకటనలకు పరిమితమయ్యారు తప్ప రక్షణ మాత్రం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వానికి మహిళల రక్షణపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలన్నారు.



మద్యపాన నిషేదం
ప్రజా సంక్షేమం కోసం
రాష్ట్ర ఖజానా పై
భారం పడినా
లెక్కచేయకుండా
మద్యపాన నిషేదాన్ని
అమలు చేసిన
అన్న ఎన్.టి.ఆర్.
- టి.డి. జనార్థన్


## ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ 29కి వాయిదా

అమరావతి: అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం తిరిగి వాదనలు వింటామని న్యాయమూర్తి తెలిపారు. చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వర్చువల్‌గా వాదనలు వినిపించారు. బుధవారం సీఐడీ తరపున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపించారు. రాజధాని నగరానికి సంబంధించిన బృహత్ ప్రణాళిక డిజైనింగ్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, దాన్ని అనుసంధానించే రహదారుల ఎలైన్‌మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైకాపా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 2022 ఏప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సీఐడీ పలువురిపై కేసు నమోదు చేసింది. చంద్రబాబును మొదటి నిందితుడిగా పేర్కొంది. ఈ కేసులో తనకు బెయిలు మంజూరు చేయాలని చంద్రబాబు పిటిషన్ వేశారు. చంద్రబాబు తరపున వర్చువల్‌గా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు పూర్వాపరాలను కోర్టు దృష్టికి తెచ్చారు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని వివరించారు.


మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ


టెలీ మెడిసిన్
రాష్ట్రంలో టెలీ మెడిసిన్
సేవలను ప్రవేశపెట్టి
మారుమూల గ్రామాలకు సైతం
మల్టీ స్పెషాలిటీ సేవలు
అందించారు
మన చంద్రన్న
- టి.డి. జనార్థన్

విద్యార్థులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి?
217 99% హామీల అమలు అంటే ఇదేనా?


నేడు
ఫీజు రీయంబర్స్‌మెంటు
అందక విద్యార్థులు ఇబ్బందులు -
ప్రతి విద్యార్థికి రూ.20 వేలు
ఇస్తానన్న హామీ
అమలు కాలేదు.
పేద పిల్లలకు ఫీజు రీయంబర్స్‌మెంట్ దూరం చేస్తున్న పెత్తందారు

చైతన్యరథం

### కార్యరూపం దాల్చని ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్ట్ పై

# కట్టుకథలు అల్లుతున్న జగన్ రెడ్డి సర్కార్



- అసలు వేయని రోడ్డులో రూ.2,400 కోట్ల లబ్ధి జరిగిందనడం కుట్రలో భాగంగా చేస్తున్న దుష్ప్రచారమే
- సీఐడీవి కేవలం రాజకీయ ప్రేరేపిత ఆరోపణలు మాత్రమే
- వాస్తవాలు వివరించిన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

అమరావతి:పుట్టని బిడ్డకు పెళ్లి చూపులు అన్నట్లు.. అసలు వేయని ఇన్నర్ రింగ్ రోడ్డులో రూ.2400 కోట్లు లబ్ధి అంటున్నారు.. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డుపై వైసీపీ, సీఐడీ చేస్తున్నవి కేవలం రాజకీయ ప్రేరేపిత ఆరోపణలు మాత్రమే అని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ స్పష్టం చేశారు. రాజధాని లేని రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని భావించిన నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, శివరామ కృష్ణన్ కమిటీ సిఫార్సుల ప్రకారం నీటి వసతి, రవాణా సౌకర్యం ఉండి, రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతాన్ని రాజధాని నిర్మాణానికి ఎంపిక చేశారని, అమరావతిగా రాజధానిని ప్రకటించినప్పుడు ప్రతిపక్షనేతగా ఉన్న జగన్‌రెడ్డి కూడా టీడీపీ ప్రభుత్వ నిర్ణయాన్ని చప్పట్లతో స్వాగతించారన్నారు. రాజధాని నిర్మాణంలో భాగంగా అమరావతి ప్రాంతంలో నిర్మించాలనుకున్న ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ లో అవినీతి జరిగిందని నేడు జగన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. నాటి ప్రభుత్వం ఇన్నర్ రింగ్ రోడ్ ఆలోచన చేసింది తప్ప, ఎక్కడా ఒక్క ఎకరం భూసేకరణగానీ, ప్రభుత్వం తరుపున నిధులు కేటాయించడం గానీ, డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇవ్వడం గానీ ఏమీ జరగలేదని, ఏమీ లేని దానిలో అవినీతి జరిగిందని చెప్పడం పిచ్చి వాగుడేనని అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ముఖ్యమంత్రి, ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగానే ఇలాంటి పిచ్చి అంశాలను తెరపైకి తెస్తున్నారని ఆమె స్పష్టం చేశారు. వేల కోట్లు విలువ ఉన్న హెరిటేజ్‌కు రూ.8 కోట్ల లాభమనడం హాస్యాస్పదం. 350 ఎకరాలు లింగమనేనికి ఉంటే.. 15 ఎకరాలకు పక్కగా రోడ్డు వెళుతుందని చెప్పడం అవివేకం. 6 కిలోమీటర్ల అవతల ఉన్న రామకృష్ణా హౌసింగ్ వారికి ఎలా లబ్ధి చేకూరింది. ఒక్క ఆరోపణ కైనా ఆధారం కానీ, చేసిన వారికి జ్ఞానం ఉన్నట్లుగా కానీ కనిపించట్లేదని అనురాధ మండిపడ్డారు. టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మాక్ అసెంబ్లీలో ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలను ఆధారాలతో సహా టీడీపీ సభ్యులు, విలేకరుల ముందు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అనురాధ వివరించారు.

### ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ - వాస్తవాలు

రూపాయి అవినీతికి ఆస్కారం లేనిది ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్. ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్ట్‌పై టీడీపీ ప్రభుత్వంలో కేవలం చర్చ మాత్రమే జరిగింది. అది కూడా ఎక్కడా కార్యరూపం దాల్చలేదు. రాజధాని అమరావతి ప్రాంతానికి ఇతర ప్రాంతాలను అనుసంధా నిస్తూ ఉన్న రోడ్లను కలుపుతూ ఒక కనెక్టివిటీ ఏర్పాటు చేయడం కోసం నాటి రాష్ట్రప్రభుత్వం ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్ట్‌పై చర్చించింది. దానిలో భాగంగా సింగపూర్‌కు చెందిన ప్రతిష్టాత్మక సంస్థ సుర్బానా జూరాంగ్ తయారు చేసిన మాస్టర్ ప్లాన్‌ను అనుసరించి స్టుప్(ఎస్‌టీయుపీ) కన్సల్టెంట్ సంస్థ దీనిని తయారు చేసింది.

సుర్బానా జూరాంగ్ ప్రపంచ స్థాయి సంస్థ కాగా స్టుప్ సంస్థ దేశంలో ముంబై, పూణే హైవేతో సహా అనేక ప్రాజెక్టులను చేపట్టిన నేపథ్యం ఉన్న సంస్థ. స్టుప్ తయారు చేసిన ఇన్నర్ రింగ్ రోడ్డు ముసాయిదాలో మూడు ఆప్షన్‌లు ఇవ్వగా ఏపీ సీఆర్డీఏ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో 08.02.2017న చేసిన తీర్మానం (101/2017)లో ఒక ఆప్షన్ ఎంచుకుని నిర్ణయం తీసుకున్నారు. దీనిపై క్షేత్ర స్థాయి పరిశీలన జరిపిన తరువాత 12.02.2018న జరిగిన సమావేశంలో ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ ముసాయిదా (202/2018)ను ఆమోదించారు. ఈ ముసాయిదాను 17.02.2018న ప్రముఖ దినపత్రికలలో ప్రచురించి గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 30 రోజుల లోపున ప్రజల నుండి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించారు. వచ్చిన 1185 అభ్యంతరాలు, సూచనలను ఒక ప్రత్యేక కమిటీ ద్వారా పరిశీలన చేయించి వాటికి అనుగుణంగా మార్పులు చేశారు. 10 రోజుల పాటు వీరితో చర్చలు కూడా జరిపారు. ఈ విధంగా తయారైన ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ తుది ప్రణాళికను ఎగ్జిక్యూటివ్ కమిటీ 10.09.2018న సిఫారసు చేయగా దానిని సీఆర్డీఏ అథారిటీ 19.09.2018న ఆమోదించింది. ఈ తుది నమూనా ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు 75 మీటర్ల వెడల్పుతో 96.25 కిలోమీటర్ల మేరకు, అమరావతిలోని 27 రోడ్లను కలుపుతూ 87.19 కిలోమీటర్ల రోడ్డును ప్రతిపాదించారు. ఈ రోడ్డు నిర్మాణంలో 41 గ్రామాలలో 3521.76 ఎకరాల భూమి అవసరం అవుతుందని అమరావతిని కలిపే 27 రోడ్లకు గాను 109.88 ఎకరాల భూమి అవసరం అవుతుందని నిర్ధారించారు. ఈ 41 గ్రామాలలో ఏయే సర్వే నెంబర్ల నుండి రోడ్డు వెళుతుందో సర్వే నెంబర్లతో సహా బహిరంగంగా ప్రచురించారు. మే 2023లో సమాచార హక్కు చట్టం కింద ఏపీ సీఆర్డీఏ ఇచ్చిన సమాచారం ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం ఒక్క ఎకరా భూమి కూడా సేకరించలేదు. ఆ పనిని మొదలు పెట్టలేదు. ఏ రకమైన బడ్జెట్ ను కేటాయించలేదు. 2018 సెప్టెంబర్లో నోటిఫికేషన్ ఇవ్వడంతోనే ఈ ప్రాజెక్ట్ ఆగిపోయిందని అనురాధ వివరించారు.

### కార్యరూపం దాల్చని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌పై వైసీపీ కట్టుకథలు.. వాస్తవాలు

వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 2022, ఏప్రిల్ 27న ఏపీ సీఐడీకి ఈ రోడ్డును ప్రతిపాదించడంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాయణ కుట్ర చేసి హెరిటేజ్, రామకృష్ణా హౌసింగ్, లింగమనేని సంస్థలకు వేల కోట్ల రూపాయలు లబ్ధి కలిగే విధంగా అవకతవకలకు పాల్పడి అధికార దుర్వినియోగం చేశారని ఫిర్యాదు చేశారు. వెంటనే ఏపీ సీఐడీ 2022 మే నెల 6వ తేదీన కేసు రిజిస్టర్ చేసింది. అంటే కేవలం వారం రోజుల్లో ఇంత పెద్ద వ్యవహారంపై ప్రాథమిక దర్యాప్తు ముగించడం, రామకృష్ణారెడ్డి ఆరోపణలను ధృవీకరించడం, సీఐడీ 16/2022 నెంబర్ తో 2022 మే నెల 9వ తేదీన ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం అంతా ఆగమేఘాలపై జరిగిపోయింది. ఇది జరిగాక గత 16 నెలల్లో నారాయణ, లింగమనేని రమేష్, రామకృష్ణ సంస్థలకు చెందిన వ్యక్తులను అరెస్ట్ చేయడానికి, వారి ఆస్తులను జప్తు చేయడానికి సీఐడీ చేయని ప్రయత్నం లేదు. సీఐడీ ఎవరిపై అయితే తప్పుడు ఆరోపణలు చేసి, విచారణ పేరుతో వేధించిందో వారందరూ కోర్టులకు వెళ్లి బెయిల్ తెచ్చుకున్నారు. దాంతో ఆ కథ అప్పుడే ముగిసింది. దాన్ని మరలా బయటకు తీసి ఇప్పుడు చంద్రబాబుని, లోకేశ్‌ను అదే కేసులో విచారించడానికి సిద్ధమయ్యారు. చంద్రబాబుని ఎలాగైనా జైల్లోనే ఉంచాలనే, ఆధారాల్లేని... అసలే మాత్రం అవినీతి జరగని వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారని స్పష్టంగా అర్థమవుతోంది. కాగితాల్లో తప్ప కనిపించని ఇన్నర్ రింగ్ రోడ్ వ్యవహారంలో పెద్ద కుంభకోణం జరిగిందని, రూ.2400 కోట్లు అక్రమంగా లబ్ధి పొందారని జగన్ రెడ్డి జేబు సంస్థ సీఐడీ.. ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసిందని అనురాధ విమర్శించారు. సీఐడీ చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని పేర్కొంటూ వాస్తవాలను ఆమె వివరించారు.

**ఆరోపణ-1:** నామినేషన్ పద్ధతిపై సుర్బానా జూరాంగ్ కు చంద్రబాబు, నారాయణ గార్లు కలిసి మాస్టర్ ప్లాన్ తయారు చేసే పనిని అప్పగించి తమకు నచ్చిన విధంగా తయారు చేయించి దానికి గాను ఆ సంస్థకు ప్రజల సొమ్ము దోచిపెట్టారు.

**వాస్తవం:** 2015లో ఏపీ సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్ తయారు చేయడం కోసం టెండర్లు పిలిస్తే, రెండు సంస్థలు దరఖాస్తు చేసినా అవి రెండు అర్హత పొందలేదు. రెండవ సారి టెండర్లు పిలిచినా అదే జరిగింది. సింగపూర్ ప్రభుత్వం సిఫారసు చేసిన సుర్బానా జూరాంగ్ అనే సంస్థకు సింగపూర్ తో సహా అనేక దేశాలలో ప్లానింగ్ మీద అనుభవం ఉంది.. ఈ కారణం చేతా, రెండు సార్లు టెండర్లు పిలిచినా అర్హత ఉన్న కంపెనీలు రానందున ఈ సంస్థకు అప్పగించారు. మాస్టర్ ప్లాన్ తయారీలో వందల కిలోమీటర్ల మేరకు ప్రణాళికను తయారు చేస్తారు. అందులో దురుద్దేశాలు ఉన్నాయని అప్పటి ముఖ్యమంత్రి, మంత్రి నారాయణ చెప్పిన విధంగా జరిగిందని చెప్పడం హాస్యాస్పదం. ఈ మాస్టర్ ప్లాన్ తయారీకి గాను ఈ సంస్థకు మొత్తం చెల్లించినది రూ.14.80 కోట్లు. ఒక అంతర్జాతీయ సంస్థకు ఒక నగర నిర్మాణం కోసం ప్రణాళిక తయారు చేయడానికి ఇచ్చిన మొత్తం ఇది. ఈ సొమ్ములో కూడా కుంభకోణం ఉందంటున్నారంటే జగన్ అండ్ కో మానసిక స్థితినిచూసి నిజంగా జాలి పడాలి.

**ఆరోపణ-2:** స్టుప్ కన్సల్టెంట్ సంస్థ తమ ముసాయిదాలో ఇచ్చిన 3 ఆప్షన్‌లలో 1వ ఆప్షన్‌ను ఎంపిక చేసి ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు వ్యయాన్ని పెంచారు. దీనిలో సొంత వారికి లబ్ధి చేకూర్చాలనే కుట్ర ఉంది.

**వాస్తవం:** ఏ ఆప్షన్ ఎంపిక చేసినా దానిపై లాభనష్టాల గురించి అదే పనిగా విమర్శలు చేయడం సహజం. ఈ ఆప్షన్ ను వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి గాని, మంత్రి గాని చేయలేదు. 15 మంది సీనియర్ అధికారులతో ఉన్న కమిటీలో పలు దఫాలు చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఆ అధికారులు ఎవరూ దీనిపై డిసెంట్ నోట్ రాయలేదు. అంటే వారు కూడా బాధ్యులే కదా? మరి వారిని ఎఫ్ఐఆర్ లో ఎందుకు చేర్చలేదో ఏపీ సీఐడీ చెప్పాలి. సమావేశంలో తీసుకున్న తీర్మానానికి అందరూ బాధ్యులవుతారు. ఇది సహజ న్యాయ సూత్రం... అదే సూత్రం సీఐడీకి వర్తించదా?

**ఆరోపణ-3:** హెరిటేజ్ సంస్థ భూములకు విలువ పెరగడానికి అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను, ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను తయారు చేశారు.

**వాస్తవం:** హెరిటేజ్ సంస్థ మార్కెట్ విలువ రూ.2171 కోట్లు(21.71 బిలియన్ రూపాయలు) అని, వారికి అమరావతిలో ఉన్న భూమి 8ఎకరాలని రామకృష్ణారెడ్డి చెప్పారు. ఉన్నది 9ఎకరాలు. అది కూడా తుళ్లూరుకు 20 కిలోమీటర్లు, అమరావతికి 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. అది కూడా జూలై 2014లోనే రిజిస్టర్ అయింది. భూమి విలువ పెరిగినా అలాభం సంస్థకు, వాటాదారులకు చెందుతుంది. ఈ 9ఎకరాల విలువ ఒక కోటి పెరిగిందని వాదించినా... దీని కోసమే మాస్టర్ ప్లాన్ ని, ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ ని సింగపూర్ సంస్థతో కుట్ర చేసి తయారు చేయించారని చెబుతుంటే ప్రజలను ఎలా నమ్మించాలనే ఆరాటం తప్ప ఎక్కడా ఎలాంటి ఆధారాలు లేవని అర్థమవుతోంది. అధికారంలో ఉన్నాం కాబట్టి.. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసినా ఎవరు ప్రశ్నిస్తారులే అన్న ధైర్యంతో అడ్డగోలుగా వాదిస్తున్నట్లు ఉంది.



హెరిటేజ్ సంస్థ తన వ్యాపారాన్ని విస్తరించే క్రమంలో గుంటూరుజిల్లాలోని కంతేరు వద్ద భూమి కొనుగో లు చేయాలని 2014 మార్చిలోనే బోర్డు ఆఫ్ డైరక్టర్స్ చేసిన తీర్మానం. అప్పటికి రాష్ట్రంలో ఇంకా ఎన్నికలే జరగకపోవటం గమనార్హం.

**ఆరోపణ-4:** లింగమనేని సంస్థలకు లబ్ధిచేకూర్చడానికి మాస్టర్ ప్లాన్‌ను, రింగ్ రోడ్డు అలైన్ మెంట్ ను అనుకూలంగా తయారు చేయించారు.

**వాస్తవం:** లింగమనేని సంస్థకు 1980నుంచి 355.34 ఎకరాలు కాజా, కంతేరు, నంబూరు గ్రామాలలో ఉన్నాయని తనఫిర్యాదులో రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆ తరువాత కూడా 10 ఎకరాల భూమి కొన్నారని తన ఫిర్యాదులో ఆయన చెప్పారు. తన భూములకు లబ్ధి చేకూరలేదని ప్రతిపాదిత ఇన్నర్ రింగ్ రోడ్డు వల్ల తన భూమి 14 ఎకరాలు పోతుందని లింగమనేని సంస్థ హైకోర్టులో వేసిన వ్యాజ్యంలో తెలియజేశారు. వందల ఎకరాల భూమి దశాబ్దాల క్రితం కొనుక్కున్న వారికి రోడ్డు ఎటునుండి వేసినా కొంత లబ్ధి. కొంత నష్టం జరగడం సహజం. దీని కోసం సింగపూర్ సంస్థలతో కుట్ర చేసి మాస్టర్ ప్లాన్ అలైన్‌మెంట్‌ను మార్చారని చేస్తున్న వాదన నిరాధారం.. పూర్తి అసంబద్ధం. ఇన్నర్ రింగ్ రోడ్డు అనేది 319 చదరపు కిలోమీటర్ల పరిధిలోని ప్రజలకు సౌకర్యం కల్పించడానికి 3560 ఎకరాల భూమిని సేకరించి వేసే మహత్తర ప్రణాళిక. ఈ పిట్టకథలు.. కట్టుకథలు దాని ముందు నిలబడతాయా?

**ఆరోపణ-5:** రామకృష్ణ హౌసింగ్ సంస్థలో అప్పటి మున్సిపల్ మంత్రి నారాయణకి వాటాలు ఉన్నప్పటికీ ఆయన ఆ విషయాన్ని బహిర్గతం చేయకుండా ఆ సంస్థకు లబ్ధి చేకూరేలా మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో మార్పులు చేశారు.

**వాస్తవం:** ఏపీ సీఐడీ .. రామకృష్ణా హౌసింగ్ బ్యాంకు ఖాతాలను స్తంభింప చేసినప్పుడు కోర్టుకు సదరు సంస్థ ఇచ్చిన వివరణలో మురుగన్ హోటల్ పక్క నుండి ప్రభుత్వం ప్రతిపాదించిన ఇన్నర్‌రింగ్ రోడ్డు వెళుతుండగా, దానికి 5.7కిలోమీటర్ల దూరంలో తమ భూములు ఉన్నాయని తమకు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధం లేదని స్పష్టంగా చెప్పారు. వారి వాదనతో ఏకీభవించిన కోర్టు వారి బ్యాంక్ ఖాతాలను విడుదల చేయించింది. రామ కృష్ణా హౌసింగ్ వారికి తమ విద్యా సంస్థల తరఫున రెండు బిల్డింగ్ లు కట్టించి (1.50 లక్షల చదరపు అడుగులు, 1.75లక్షల చదరపు అడుగులు) దీర్ఘకాలిక పద్ధతి పై అద్దెకు తీసుకోవడానికి నారాయణ సంస్థల వారు బ్యాంకు ఖాతాల ద్వారా దఫాదఫాలుగా రూ.12కోట్లు బదిలీ చేశారు. ఈ ప్రాజెక్టు అమలు కాకపోవడం వల్ల వాటిని వెనక్కి కూడా తీసుకున్నారు. అంతే కానీ నారాయణకు రామకృష్ణా హౌసింగ్ ఎప్పుడు, ఎక్కడా భాగస్వామ్యం లేదు... ఉన్నట్టు జరుగుతున్నది అంతా ఉత్తుత్తి ప్రచారం మాత్రమే.

- (మిగతా వివరాలు 5లో)

## కార్యరూపం దాల్చని ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్ట్ పై

# కట్టుకథలు అల్లుతున్న జగన్ రెడ్డి సర్కార్

(4వ పేజీ తరువాయి)

**ఆరోపణ-6:** రామకృష్ణ హౌసింగ్ సంస్థ భూములు నిషిద్ధ జాబితాలో ఉన్నా, వారి కోసం జోనల్ డెవలప్ మెంట్ ప్లాన్ లు మార్చి వారి బిల్డింగ్ ప్లాన్ లకు అనుమతి ఇచ్చారు. వారి భూముల తరువాత కట్టడాలు రాకుండా గ్రీన్ జోన్‌గా ప్రకటించి అక్కడి రైతులకు అన్యాయం చేసి వీరికి మేలు చేకూర్చారు.

**వాస్తవం:** రామకృష్ణ హౌసింగ్ వారి బిల్డింగ్ ప్లాన్ లకు రాష్ట్రం ఏర్పడక ముందు 2013లోనే అప్పటి వీజీటీఎం ఉడా అధికారులు అనుమతులు ఇచ్చారు. జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లు కూడా 2013లోనే ఆమోదం పొందాయి. సీఆర్డీఏ చట్టం ప్రకారం అప్పటికే ఆమోదం పొందిన జోనల్ డెవలప్ మెంట్ ప్లాన్‌లలో ఏ మార్పులు చేయవలసిన అవ సరం లేదు. ఇంత నిస్సిగ్గుగా కోర్టులు.. ప్రజలను తప్పు దారి పట్టించడం ఆళ్ల గొప్పతనం అనుకోవాలా?

**ఆరోపణ-7:** అప్పటి మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ తనఆస్తుల విలువను పెంచుకోవడానికి అనుకూలంగా మాస్టర్ ప్లాన్‌ను, ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్‌ను తయారు చేయించారు.

**వాస్తవం:** సమాచార హక్కు చట్టం క్రింద ఏపి సీఆర్డీయే 2022లో ఇచ్చిన సమాచారం ప్రకారం పోరంకిలోని సర్వే నెం.488లో నారాయణకు ఉన్న భూమి ప్రతిపాదించిన రింగ్ రోడ్డులో కలిసిపోతుందని అందువల్ల భవన నిర్మాణాలకు అనుమతి ఇవ్వలేమని సీఆర్డీఏ తెలియజేసింది.

**ఆరోపణ-8:** నామినేషన్ పద్ధతిపై సుర్బానా జూరాంగ్ కు మాస్టర్ ప్లాన్ తయారీని అప్పగించడం సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాలకు విరుద్ధం.

**వాస్తవం:** 2014 డిసెంబర్ 5వ తేదీ నుండి 27.07.2016 జూలై 27వ తేదీ వరకు ఐఏఎస్ అధికారి నాగులపల్లి శ్రీకాంత్ స్పెషల్ కమిషనర్ హోదాలో మరియు కమిషనర్ సీఆర్‌డీఏ హోదాలో ఈ నిర్ణయాలలో ప్రధాన భూమిక వహించారు. కమిషనర్‌గా ఆయన తీసుకున్న ఈ నిర్ణయాలు నేరపూరితమైతే అయన పేరును ఎఫ్ఐఆర్‌లో ఎందుకు చేర్చలేదో సీఐడీ చెప్పాలి. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాలకు ఇది విరుద్ధమని అయన బోర్డుకు రాతపూర్వకంగా తెలియజేయాలి. తెలియజేయనప్పుడు ఆయన్ని ప్రాసి క్యూట్ చేయకుండా అర్థం పర్థంలేని ఆరోపణలు మాపార్టీపై చేయడం సిగ్గుచేటు. శ్రీకాంత్‌పై కరకట్ట కమలాసన్ ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎందుకు ఫిర్యాదు చేయలేదు?

ఈ వ్యవహారంలో లోకేశ్ పేరు చెప్పడం చూస్తే, ఈ అవినీతి ప్రభుత్వ తీరు రష్యా ఉక్రెయిన్ యుద్ధం కూడా లోకేశ్ చెబితేనే జరిగిందని చెప్పినట్టు ఉంది. పిచ్చోడి చేతిలో రాయిలా.. జగన్ రెడ్డి పాలన ఉంది అనడానికి ఇంతకంటే నిదర్శనాలు ఏమైనా కావాలా?

### టీడీపీలో అలజడి రేపి, ప్రజల్ని గందరగోళ పరచాలన్న ప్రభుత్వ కుట్రల్లో భాగమే..

నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసాలు, అరాచకాలు సృష్టిస్తూ, అవినీతి.. దోపిడీయే ధ్యేయంగా పాలన సాగించింది. ఈ ప్రభుత్వం పని అయిపోయిందని వచ్చే ఎన్నికల్లో టీడీపీ నే విజయం సాధిస్తుందని ఇప్పటికే అన్ని సర్వేలు చెబుతున్నాయి. దాంతో ఏదో రకంగా తెలుగుదేశంపార్టీని దెబ్బతీయాలి... ఆ పార్టీ అధినేతను మానసికంగా దెబ్బకొట్టాలన్న దురాలోచనలో భాగమే మొన్నటి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్... నేడు ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్ట్‌పై చేస్తున్న దుష్ప్రచారం. ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందంటూ ఏ 14గా లోకేశ్ పేరు చేర్చడం రాజకీయ కక్షసాధింపులో భాగమే. హెరిటేజ్ సంస్థకు లబ్ధి చేకూర్చడానికి ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్‌మెంట్ మార్చారనడం కూడా అసత్యప్రచారమే. లింగమనేని సంస్థ ఇన్నర్ రింగ్ రోడ్ వేయడం వల్ల తమకు నష్టమని, 14 ఎకరాల భూములు పోతాయని హైకోర్టులో చెప్పి, ఆధారాలతోసహా నిరూపించింది. అలానే రామకృష్ణ సంస్థ కూడా ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రతిపాదనలో పేర్కొన్న విధంగా పూర్తయితే, దానికి మాభూములకు 6 కిలోమీటర్లకు పైగా దూరముందని కూడా హైకోర్టుకి చెప్పింది. ఏ సంస్థ .. ఏ వ్యక్తికి ఎక్కడా లబ్ధి కలిగే అవకాశం లేదని స్పష్టంగా తేలాకే హైకోర్ట్ ఇంతకు ముందు ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్నవారికి ఎప్పుడో బెయిల్ మంజూరు చేసింది. ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ డిజైన్ కోసం చెల్లించిన సొమ్ము కూడా అధికారులు నిబంధనల ప్రకారమే చెల్లించారు.

నిజంగా ఈ వ్యవహారంలో తప్పు జరిగితే అసలు మొత్తం ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజె క్ట్‌లో కీలకంగా వ్యవహరించిన ఐఏఎస్ అధికారి శ్రీకాంత్‌ను ఈప్రభుత్వం, సీఐడీ ఎందుకు విచారిం చలేదు? క్విడ్ ప్రోకో.. ఇన్‌సైడ్ ట్రేడింగ్ అనే పదాలు.. వాటి అర్థాలు జగన్‌రెడ్డికి తెలిసినంతగా మరెవరికీ తెలియవు. చంద్రబాబుపై పెట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ తప్పుడు కేసు అయినా.. ఇప్పుడు లోకేశ్ పేరు చేర్చిన ఇన్నర్ రింగ్‌రోడ్ కేసు అయినా తెలుదేశం పార్టీ లో అలజడి సృష్టించి, ప్రజల్ని గందరగోళపరచడానికి చేస్తున్నవే తప్ప మరోటి కావు. రైతులు రాజధాని నిర్మాణానికి ఇచ్చిన భూముల్ని ఎవరైనా అన్యాక్రాంతం చేస్తుంటే, వారు చూస్తూ ఊరుకుంటారా? ఈ నీతిమాలిన ప్రభుత్వానికి ఆ మాత్రం ఇంగిత జ్ఞానం కూడా లేదని అనురాధ విమర్శించారు.




### పుట్టని బిడ్డకు పెళ్లిచూపులన్నట్టు.. అసలు వేయని రోడ్డులో రూ.2400 కోట్ల లబ్ధి అంటున్నారు

పుట్టని బిడ్డకు పెళ్ళి చూపులు అన్నట్లు వేయని రోడ్డుకు రూ.2400కోట్ల లబ్ది అట. వేల కోట్లు విలువ ఉన్న హెరిటేజ్‌కు రూ.8 కోట్ల లాభమట. 350 ఎకరా లు ఉన్న లింగమనేనికి ఆయనకు చెందిన 15 ఎకరాల పక్కగా రోడ్డు వెళుతుందట. 6 కిలోమీటర్ల అవతల ఉన్న రామకృష్ణా హౌసింగ్ వారికి లబ్ది చేకూరిందట. 2013లో తీసుకున్న రామకృష్ణా హౌసింగ్ భవన నిర్మాణ అనుమతులకు సింగపూర్ సంస్థతో కుట్ర చేశారట. ఇలా చెప్పేవాటిలో ఏ ఒక్క ఆరోపణకూ సరైన ఆధారం లేదు, అలా ఆరోపించేవారికి మెదడు ఉన్నట్టు అనిపిం చడంలేదు.

ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్ట్‌పై వైసీపీ నేతలు, మంత్రులు, జగన్‌రెడ్డి ఆడమన్నట్లు ఆడుతున్న విచారణ సంస్థలు చేస్తున్నవి కేవలం రాజకీయ ప్రేరేపిత ఆరోపణలు మాత్రమే. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుకు టోల్ గేట్‌లను వేలం వేస్తే రూ.7380 కోట్లు వచ్చింది. అభివృద్ధి అంటే అర్థమయ్యే వారికి ఈ ప్రణాళికల విలువ తెలుస్తుందని అనురాధ దుయ్యబట్టారు.

# ఉండవల్లీ.. ఊసరవెల్లిలా ఎందుకు మారావ్!

- జగన్ అండ్ కో అక్రమాలపై మౌనం ఎందుకు?
- విధ్వంసకుడి చర్యల్లో భాగమై వ్యక్తిత్వం కోల్పోవద్దు
- టీడీపీ సీనియర్ నేత అయ్యన్న పాత్రుడు విమర్శలు



రాజమహేంద్రవరం: మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ బాగా చదువుకున్నారు, నాకంటే ముందు రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి, ఆయనను నేడు రాష్ట్ర ప్రజలు ఊసరవెల్లి అనే పరిస్థితి ఎందుకు వచ్చిందో ఒకసారి ఆత్మపరిశీలన చేసు కోవాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు హితవు పలికారు. రాజమండ్రిలోని నారా లోకేష్ క్యాంపు సైట్ వద్ద అయ్యన్నపాత్రుడు బుధవారం విలేకరు లతో మాట్లాడుతూ... టీడీపీ అధినేత చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేసిన స్కిల్ కేసును సీబీఐ తో విచారించాలని హైకోర్టులో ఉండవల్లి కేసు వేశారన్నారు. అసలు ఆకేసులో ఏమైనా పస ఉం దా? ఆకేసుకు సంబంధించిన ఒక్క అధారమైనా ఉందా? డబ్బులు ఏదైనా చంద్రబాబు కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లోకి ఒక్కరూపాయి అయినా వెళ్లినట్లు ఆధారం ఉందా? చంద్రబాబును బయట తిరగనివ్వకూడదనే దురు ద్దేశంతో జగన్ కుట్రలు పన్నుతుంటే... దానికి ఉండవల్లి సహకరిస్తున్నారు. చంద్రబాబు పరిపా లనలో మద్యం సీసాలు చూపి ప్రజలకు ఎన్నో కథ లు చెప్పావ్... నేటి పాలనపై ఒక్కసారి అయినా మాట్లాడావా? జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలపై ఎందుకు నోరు మెదపడం లేదు? రాష్ట్ర ప్రజలకు ఉండవల్లి సమాధానం చెప్పాలని అయ్యన్న పాత్రుడు డిమాండ్ చేశారు.

### వైసీపీ అక్రమాలపై ఎందుకు నోరెత్తలేదు?

తిరుపతి దేవస్థానంలో విపరీతమైన దోపిడీ జరుగుతుంటే ఒక్కసారి కూడా నోరు విప్పలేదు. దేవస్థానాలకు చెందిన 43వేల ఎకరాలు కనబడ డం లేదు అని మంత్రి చెబితే ఒక్కసారి కూడా నోరెత్తలేదు ఎందుకు? గోదావరిలో ఇసుకను దోచుకుంటున్న వారిపై ఎందుకు మాట్లాడలేదు? ఆ ఇసుక దోపిడీలో నీకు ఏమైనా వాటా ఉందా? రాజానగరం ఆవ భూముల్లో కుంభకోణం జరిగితే ఒక్కసారి కూడా మాట్లాడలేదు. కత్తిపూడి జంక్షన్ వద్ద ఫారెస్ట్ భూముల్లో ఖనిజ సంపద దోచుకుం టుంటే ఒక్కసారి కూడా నోరెత్తలేదు. ల్యాటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వి దాన్ని భారతి సిమెంట్ కం పెనీలకు టిప్పర్లతో పోలీసుల కనుసన్నల్లో తోలు తుంటే ఒక్కసారి కూడా నోరెత్తలేదు. లక్షల టిడ్కో ఇళ్లను పేదలకు ఇవ్వకుండా జగన్మోహన్‌రెడ్డి ఏడిపి స్తుంటే ఎందుకు నోరెత్తలేదు? మేధావిగా చెప్పు కుని తిరిగే నువ్వు తప్పుడు మనుషులకు సహకరిం చడం ఏమిటని అయ్యన్న పాత్రుడు ప్రశ్నించారు.

### జగన్ అక్రమాలపై ప్రశ్నించలేరా?!

ఉండవల్లి రామోజీరావుపై ఎప్పటి నుండో పోరాటం చేస్తున్నాడు. కానీ రామోజీరావుపై ఈ రాష్ట్రంలో ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదు. రామోజీరావు ఒక్కరికి కూడా అన్యాయం చేయలేదు. అగ్రిగోల్డ్ బాధితులు కొన్ని వేల మంది ఉన్నారు. వారి సమస్యలపై ఉండవల్లి ఒక్కసారి కూడా ఎందుకు నోరెత్తలేదు? ఉండవల్లి ముఖ్య మంత్రి డైరెక్షన్‌లోనే మాట్లాడతాడా? నువ్వు మేధావివా.. మేతావివా? ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. రాష్ట్రానికి రాజధాని లేదు. ఒక్క సారి కూడా రాజధాని గురించి ముఖ్యమంత్రిని నిలదీయలేదు. ఇలాంటి మేధావి రాష్ట్రంలో ఉండడం బాధాకరం. పోలీసులు జగన్ చుట్టూ తిరగడం తప్ప... శాంతిభద్రతలు, యువత భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదు. గంజాయి సరఫరాలో ఏపీని జగన్ మొదటి స్థానంలో నిలబెడితే కనీసం ఒక్కసారి కూడా యువత భవిష్యత్తు గురించి ఉండవల్లి నోరెత్తలేదని అయ్యన్న పాత్రుడు తప్పుబట్టారు.

### కుట్రదారులతో కుమ్మక్కు కావద్దు

జగన్మోహన్‌రెడ్డి మద్యం సీసాల్లో విషపూరితమైన మద్యం పోసి అమ్ముతుంటే మీకు కనబడడం లేదా? 25ఏళ్లకు ఏపీ మద్యంపై జగన్మోహన్ రెడ్డి అప్పులు తెస్తే ఇది కూడా మీకు కనబడలేదా? కలెక్టర్ కార్యాలయం మొదలు రైతు బజార్ మీద కూడా జగన్మోహన్‌రెడ్డి అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు. ఇలాంటి పరిస్థితులపై ఒక్కసారి కూడా మేధావి ఉండవల్లి ఎందుకు నోరెత్తడం లేదు? ఉండవల్లి చేసే విశ్లేషణ నిష్పక్షపాతంగా చేయాలి తప్ప... ఒక వర్గానికి కొమ్ముకాసేలా వ్యవహరించడం సరికాదు. ఉండవల్లి తనఅనుభవాన్ని, మేధో శక్తిని రాష్ట్ర భవిష్యత్తు కోసం ఉపయోగించాలి. కుట్రదారులతో కుమ్మక్కై నిజాయితీని, వ్యక్తిత్వాన్ని కోల్పోవద్దు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న విధ్వంసకుడి చర్యల్లో ఉండవల్లి పాత్రదారుడు కావద్దని అయ్యన్నపాత్రుడు విజ్ఞప్తి చేశారు.

# ముందు అరెస్ట్.. తరువాత సాక్ష్యాల కోసం పరుగులు

- చంద్రబాబు అరెస్ట్‌లో సీఐడీ తీరుపై వర్ల రామయ్య విమర్శ
- ఏ తప్పూ చేయని చంద్రబాబును అభూత కల్పనలతో అరెస్టు చేసి, ఆధారాల కోసం వెతుకుతున్నారు
- సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరఫున న్యాయవాదులు వ్యవహరించిన తీరుతో ముఖ్యమంత్రి ఎంతగా కక్షగట్టారో అర్థమవుతోంది
- రాజకీయ కక్షతోనే చంద్రబాబును జైలు పాలు చేసిన జగన్మోహన్ రెడ్డి

అమరావతి: రాజకీయ కక్షతోనే టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపించారని పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. ఏదైనా నేరం జరిగితే పోలీసులు తగిన సాక్ష్యాధారాలు సేకరించిన తర్వాత సంబంధిత ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు పంపుతారు.. న్యాయస్థానం పోలీసులు ప్రవేశపెట్టిన సాక్ష్యాలు పరిగణనలోకి తీసుకుని ముద్దాయిని జ్యుడీషియల్ కస్టడీ (రిమాండ్)కి పంపుతుందని బుధవారం ఒక ప్రకటనలో వర్ల వివరించారు. కానీ, స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు ఏ తప్పూ చేయకపోయినా, ఏ సాక్ష్యాధారాలు లేకపోయినా, రాష్ట్ర ముఖ్యమంత్రి కక్ష గట్టి తాను ఏ విధంగా చంచల్ గూడ జైల్లో 16 నెలలు రిమాండు ఖైదీగా జైలు జీవితం గడిపారో అదే విధంగా చంద్రబాబు కూడా 16 రోజులైనా జైలు జీవితం గడపాలని అమాయకుడైన సీఐడీ అధిపతి ఎన్.సంజయ్‌పై ఒత్తిడి తెచ్చి, ఆయనను వ్యక్తి గత కారణాలతో బెదిరించి చంద్రబాబుని తప్పుడు కేసులో అరెస్టు చేయించి ఈ నాటికి 19 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉంచడం జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత కక్ష సాధింపులో భాగమే. ఈ నెల 9వ తేదీ తెల్లవారు జామున నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసిన తర్వాత ఆయనకు వ్యతిరేకంగా సాక్ష్యాల సేకరణ కోసం సీఐడీ అధికారులు పరుగులు తీసిన విధానం జగన్మోహన్ రెడ్డి కక్ష, కార్పణ్యాలకు నిదర్శనం. తాను ఏ తప్పు చేయకపోయినా పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని, తన కేసును క్వాష్ చేయాలని న్యాయస్థానాల్లో పిటిషన్ వేసిన నాటి నుండి ప్రభుత్వ యంత్రాంగమంతా ముఖ్యమంత్రి కనుసన్నల్లో చంద్రబాబు జైలు నుండి విడుదల కావడానికి



వీల్లేదన్నట్లుగా పరుగులు తీయడం శోచనీయం. రాష్ట్రంలోని ప్రభుత్వ న్యాయవాదులందరు కూడా విజయవాడలో మకాం వేసి అసలు అడ్వకేట్ జనరల్‌ను పక్కన పెట్టి చంద్రబాబుపై వ్యక్తిగత కక్షతో కొట్టుమిట్టాడే అడిషనల్ అడ్వొకేట్ జనరల్‌కు ఈ కేసులో కీలక వ్యక్తిగా బాధ్యతలను అప్పగించడం జగన్మోహన్ రెడ్డి ఫ్యాక్షన్ విధానానికి నిదర్శనం. ఈ రోజు సుప్రీంకోర్టులో కూడా సుప్రీంకోర్టు న్యాయమూర్తి 'నాట్ బిఫోర్ మీ' అని వెల్లడించినపుడు, చంద్రబాబు తరపు న్యాయవాది చీఫ్ జస్టిస్ కోర్టుకు పరుగులు తీసినపుడు ప్రభుత్వం తరపున వాదించే న్యాయవాదులు కూడా చంద్రబాబు న్యాయవాది వెంట పరుగులు తీయడం, వారి ఉత్సాహం, ఆతృత, అంతా చూస్తే ముఖ్యమంత్రి ఈ కేసులో చంద్రబాబుకు ఎటువంటి ఊరటా కలగకూడదనే పట్టుదలతో ఉన్నట్లు స్పష్టమవుతోంది. మామూలుగా, ముద్దాయి తరపున సుప్రీంకోర్టుకు వెళితే, ప్రభుత్వం అట్టే పట్టించుకోదు. కక్ష గట్టి, వెంటబడి, ముద్దాయికి న్యాయం జరగకూడదని ప్రభుత్వం ఈ రకంగా బరితెగించి వ్యవహరించిన దాఖలాలు గతంలో ఎప్పుడూ ఎక్కడా లేవు. ముఖ్యమంత్రి ఏ దురుద్దేశంతో చంద్రబాబుని సాధించాలని తప్పుడు కేసులు పెట్టినా, దొంగ కేసులు పెట్టినా, వ్యవస్థలపై ఒత్తిడి తెచ్చినా, ప్రజాస్వామ్యవాదులైన ప్రజలందరు కూడా ఏ తప్పూ చేయని చంద్రబాబుతో నిలిచి ధర్మం గెలవాలని కోరుతున్నారు. కనుక, చంద్రబాబు కడిగిన ముత్యంలా జగన్మోహన్ రెడ్డి కక్ష పూరిత కేసుల పరంపర నుండి విజేతగా బయటపడతారని వర్ల రామయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

## గేరు మార్చినా బోరుకు వచ్చిన బండి నడవదు

### నిన్ను భరించలేం జగన్‌రెడ్డీ: కళావెంకట్రావు



అమరావతి: రాష్ట్రంలోని ప్రజలంతా వైసీపీ అరాచక, దౌర్జన్య, మోసపూరిత పాలన పట్ల ఉగ్రులై నిన్ను భరించలేం జగన్ రెడ్డీ అంటుంటే... సీఎం జగన్‌రెడ్డి మాత్రం ఆంధ్రాకు మళ్లీ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావు విమర్శించారు. రాష్ట్రంలో విధ్వంసం, విద్వేషంతో అన్ని రంగాలను నాశనం చేసి అన్ని వర్గాల ప్రజలను సమస్యల వలయంలోకి నెట్టారని బుధవారం ఒక ప్రకటనలో కళావెంకట్రావు దుయ్యబట్టారు. నిన్నగాక మొన్న ఇండియా టుడే సీ ఓటర్ నిర్వహించిన సర్వేలో వైసీపీ 3 స్థానాలకు మించి రావన్న విషయం బట్టబయలైంది. ఇప్పుడు 175 స్థానాల్లో గెలుపంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ ప్రజలను మభ్యపెట్టడానికి జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఉప ఎన్నికల్లో కూడా వైసీపీ అరాచకాలను ఎదిరించి మెజారిటీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. జగన్‌రెడ్డి అరాచకాలను, అప్రజాస్వామిక నిర్ణయాలను నిరసిస్తూ వైసీపీ శ్రేణులు పులువురు టీడీపీలో చేరుతున్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గిద్దలూరులో వైసీపీ ఎంపీటీసీ, సర్పంచ్‌లు తెలుగుదేశం పార్టీలో చేరుతుంటే కిడ్నాప్‌లకు కూడా పాల్పడడానికి వైసీపీ నేతలు ప్రయత్నించారు. రాష్ట్రానికి జగన్‌రెడ్డి పాలన ఒక యమగండంగా మారింది. నాలుగున్నరేళ్ల పాలనలో ఇబ్బందిపడని వర్గమంటూ లేదు. 'నిన్ను భరించలేం జగన్' అని ప్రజలు అంటుంటే జగన్ మాత్రం 'ఎందుకు ఆంధ్రకి జగనే కావాలి' పేరుతో కొత్త కార్యక్రమాన్ని చేపట్టడం సిగ్గుచేటు. ఎందుకు జగన్ ఆంధ్రాకి కావాలో ఆయనే చెప్పాలి...2.13 లక్షల ఉద్యోగాలని ఇవ్వకుండా యువతను మోసం చేసినందుకా? కమీషన్ల కోసం పరిశ్రమల్ని తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేసినందుకా? మద్య నిషేధం చేస్తానని మాట తప్పి నాసిరకం మద్యంతో మహిళల తాళిబొట్లు తెంచుతున్నందుకా? సీపీఎస్ రద్దు చేయకుండా ఉద్యోగులను మోసం చేసినందుకా? ప్రత్యేక హోదాను కేసుల మాఫీకి తాకట్టు పెట్టి రాష్ట్రానికి ద్రోహం చేసినందుకా? రైతు భరోసా రూ. 12500 ఇస్తా అని చెప్పి రూ. 7500 ఇచ్చి మోసం చేసినందుకా? వ్యవసాయానికి సాయం అందించకుండా అన్నదాతల ఉసురు తీస్తున్నందుకా? మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా... పట్టించుకోనందుకా? టీడీపీ హయాంలో శరవేగంతో పోలవరం ప్రాజెక్టును అయిదేళ్లలో 72 శాతం పూర్తి చేస్తే జగన్ పాలనలో నాలుగున్నరేళ్లలో 4 శాతం పనులు కూడా పూర్తి చేయకుండా రైతులను నట్టేట ముంచిన రైతుద్రోహి జగన్‌రెడ్డి. ఎందుకు మళ్లీ ఆంధ్రాకి జగనే కావాలో సీఎం జగన్, వైసీపీ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలి. నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని నలభై ఏళ్లు వెనక్కి నెట్టి... సిగ్గులేకుండా మళ్లీ జగనే కావాలి అంటూ ప్రచారం చేస్తారా అని కళావెంకట్రావు మండిపడ్డారు.

## నీతిపరులంటే జగన్ రెడ్డికి నచ్చదు

- అందుకే చంద్రబాబు, లోకేశ్‌లను తప్పుడు కేసులతో అడ్డుకుంటున్నాడన్న జీవీ ఆంజనేయులు
- అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డుకి లోకేశ్ కు ఏం సంబంధం ఉంది?
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా చేసిన లోకేశ్‌కు.. రాజధానిలో వేయని ఇన్నర్ రింగ్ రోడ్డుకి లింక్ పెట్టడం జగన్‌రెడ్డి భయానికి నిదర్శనం
- యువగళం పాదయాత్రతో జగన్ రెడ్డి ప్యాంట్లు తడుపుకుంటున్నాడు



అమరావతి: రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డుకి, టీడీపీ యువనేత లోకేశ్‌కు సంబంధం ఏమిటని, యువగళం పాదయాత్రకు భయపడి ప్యాంట్లు తడుపుకుంటున్న జగన్‌రెడ్డి తప్పుడు కేసులు పెట్టి లోకేశ్‌ను కూడా జైలుకుపంపే ప్రయత్నాలు చేస్తున్నాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించా రు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఇన్నర్‌రింగ్ రోడ్డు నిర్మా ణానికి భూసేకరణ జరగకుండా, ఎక్కడా రోడ్డే వేయకుండా లోకేశ్ ప్రమేయం ఉంద ని సీఐడీ చెప్పడం ముమ్మాటికీ జగన్‌రెడ్డి దుర్మార్గాల్లో భాగమేనని మండిపడ్డారు. ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో అవినీతి జరిగిందని చెప్పడం నిజంగా బుద్ధిలేని తనమే. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన లోకేశ్ కు ఇన్నర్ రింగ్ రోడ్డుకి ఎలాంటి సంబంధంలేదు. అసలు అమలే కాని ప్రాజెక్ట్‌లో తప్పు జరిగిందంటూ సీఐడీ ఎఫ్.ఐ.ఆర్‌లో యువ నేత లోకేష్ పేరు చేర్చారంటే జగన్‌రెడ్డి ఎంతగా భయపడుతున్నాడో అర్థమవుతోం దని ఆంజనేయులు ఎద్దేవా చేశారు.

### జగన్ రెడ్డి ఒక్కసారి కూడా ఎందుకు ఆస్తులు ప్రకటించలేదు?

చంద్రబాబు, ఆయన కుటుంబం పదేళ్ల నుంచి వారి ఆస్తులపై ప్రకటన చేస్తోంది. అలా ఏనాడైనా జగన్‌రెడ్డి గానీ, ఆయన కుటుంబసభ్యులుగానీ ప్రకటించారా? అలా ప్రకటించే దమ్ము, ధైర్యం జగన్‌రెడ్డికి ఉందా? పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ అయిన హెరిటేజ్‌పై వచ్చే ఆదాయం అంతా పారదర్శకంగా వస్తున్నదే.అంతకుమించి రాజకీయాలను అడ్డం పెట్టుకొని ఎక్కడా ఏనాడూ చంద్రబాబు తప్పుచేసింది లేదు. నీతి నిజాయితీలకు మారుపేరైన చంద్రబాబుని ప్రజలు ఆదరిస్తున్నారన్న అక్కసుతోనే జగన్‌రెడ్డి అన్యాయంగా తప్పుడుకేసులతో మా నాయకుడిని జైలుకు పంపాడు.అవినీతి పరులకు నీతివంతులంటే ఏహ్యాభావం. అందుకే కావాలనే చంద్రబాబుపై తప్పుడు కేసుపెట్టించి జైలుకు పంపాడు.నీతిపరుడైన చంద్రబా బుని ధైర్యంగా ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక నే జగన్‌రెడ్డి ఇలాంటి తప్పుడు దారుల్లో వెళ న్నాడు.అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాం తిని ఆపాలనుకోవడం ఎంత మూర్ఖత్వమో, రేపు జరగబోయే ఎన్నికల్లో టీడీపీ విజయా న్ని అడ్డుకోవడం కూడా జగన్‌రెడ్డి తరంకా దని ఆంజనేయులు స్పష్టం చేశారు.

### జగన్ రెడ్డి బతుకే బినామీ బతుకు..

జగన్‌రెడ్డి బతుకే బినామీ బతుకు. చంద్రబాబు అయినా, టీడీపీ నేతలమైన తామైనా మాకు ఈ ఆస్తులు ఉన్నాయి... ఈ ఇళ్లు, పొలాలు, భూములున్నాయని గర్వంగా చెప్పుకోగలం. కానీ జగన్ రెడ్డి తనపేరిట ఉన్న ఆస్తుల్ని బినామీల పేరుతో పెట్టి, తనకేమీ లేవంటూ నక్క వినయాలు ప్రదర్శిస్తుంటాడు. సాక్షి పేపర్, టీవీ తనవి కావని చెప్పడం జగన్‌రెడ్డి లాంటి అబద్దాల కోరు, అవినీతిపరుడికే సరిపోయింది. వైసీపీ నేతల అవినీతి చిట్టా విప్పితే, వారు జగన్‌రెడ్డికి ఏమాత్రం తీసిపోరని ఆంజనేయులు అన్నారు.

### జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో రైతులు చుక్కలు చూపిస్తారు

పేదలకు ఇళ్లపట్టాలంటూ సెంటు పట్టా ల పేరుతో రూ.7వేల కోట్లు దిగమింగారు. ఇసుక, మద్యం, మైనింగ్ మాఫియాలతో ఎక్కడికక్కడ, ఎవరి ఇష్టానుసారం వారు దోచేస్తున్నారు. చుక్కల భూముల సమస్య పరిష్కారం కూడా జగన్‌రెడ్డి, వైసీపీ నేతల దోపిడీ కోసమే. చుక్కల భూములు రాష్ట్రం లో దాదాపు 2లక్షల ఎకరాలుంటే, జగన్ రెడ్డి అతని ముఠా లక్షా 50వేల ఎకరాలను కాజేశారు. విలువైన భూముల్ని 22ఏ జాబితాలో చేర్చి, అర్హులైన భూ హక్కుదారుల్ని వేపుకుతింటున్నారు. డబ్బులిస్తే ఆ భూము ల్ని 22 ఏ జాబితా నుంచి తప్పిస్తున్నారు. చుక్కల భూములు సాగు చేసుకుంటున్న రైతులకు జగన్‌రెడ్డి సర్కార్ ఇన్నాళ్లూ చుక్క లు చూపించింది.. రేపు జరగ బోయే ఎన్ని కల్లో ఆ రైతులే జగన్‌రెడ్డికి, అతని ప్రభు త్వానికి చుక్కలు చూపించ దానికి సిద్ధంగా ఉన్నారని ఆంజనేయులు తేల్చిచెప్పారు.

## సెటిలర్ల ఓట్లు కావాలి.. కానీ వాళ్లకి హక్కులు లేకుండా చేస్తారా

### కేటీఆర్ వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్

హైదరాబాద్: తెలుగుదేశం జాతీయఅధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రి కేటీ ఆర్‌కు.. చంద్రబాబుకి మద్దతుగా నిరసన తెలిపే వాళ్ల ఓట్లు కావాలి.. కానీ వాళ్లకి హక్కులు లేకుండా చేస్తారా? నిరసన తెలియచేసే వాళ్లని అడ్డుకుంటే ప్రజలు చెంపలు వాయిస్తారు. అవసరం అయితే వినతిపత్రం తీసుకొని అనుమతి ఇవ్వాలి తప్పా... తిరస్కరించడం తప్పు. ఎన్నికల్లో సెటిలర్స్ బీఆర్ఎస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెడుతారు. పన్నులు కట్టించుకొని, ఓట్లు వేయించుకొని మా రాష్ట్రం సమస్య కాదని అంటే ప్రజలు మూతి పండ్లు రాలగొడతారు. ఐటీ రంగం వాళ్లు ప్రొటెస్ట్ చేస్తా అంటే ఒప్పుకోకపోవడానికి హైదరాబాద్ కేటీఆర్ జాగీరా? సీఎం కేసీఆర్ ఢిల్లీ వెళ్లి తెలంగాణ అంశంపై ప్రొటెస్ట్ చేయొచ్చు. ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఇక్కడి ఐటీ వాళ్లు నిరసన తెలియచేస్తే అడ్డుకోవడం ఏంటి? చంద్రబాబు జాతీయ స్థాయి వ్యక్తి. చంద్రబాబు అంత అనుభవం ఉన్నవాళ్లు వేళ్లపై లెక్కపెట్టవచ్చు అని రేవంత్‌రెడ్డి మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్ట్ పై రేవంత్ రెడ్డి నేరుగా ఇప్పటి వరకూ స్పందించలేదు. కానీ అరెస్టులపై నిరసనలు చేసుకోవడానికి అనుమతిచ్చేది లేదని కేటీఆర్ కామెంట్స్ చేసిన తర్వాత స్పందించారు. చంద్రబాబు అరెస్టు కేసుల గురించి మట్లాడలేదు కానీ..కేటీఆర్ కామెంట్స్ ను మాత్రం తప్పు పట్టారు. తెలంగాణ ఉద్యమం సమయంలో వైట్ హౌస్ ముందే ధర్నాలు చేశామని.. ఐటీ కారిడార్ లో చేస్తే తప్పేముందన్నారు. చంద్రబాబు అరెస్టు విషయంలో తెలంగాణలో టీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్ నేతలు కూడా ధైర్యంగానే స్పందించారు. బీఆర్ఎస్ హైకమాండ్ మాత్రమే.. తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తోంది. రాజకీయ కక్ష సాధింపుల అరెస్ట్ అనే అభిప్రాయంతోనే ఎక్కువ మంది ఉన్నారు. అదే చెబుతున్నారు. టీ పీసీసీ చీఫ్ గా ఉన్నందున.. తన అభిప్రాయం చెబితే.. వివాదం అవుతుందని రేవంత్ రెడ్డి స్పందించలేదు.







# మీ రుణం తీర్చుకోలేనిది

## సంఘీభావం తెలిపిన మహిళలకు భువనేశ్వరి కృతజ్ఞతలు

రాజమహేంద్రవరం: టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని పెద్దాపురం, చాగల్లు ప్రాంతాలకు చెందిన వివిధ వర్గాల మహిళలు బుధవారం కలసి సంఘీభావం తెలిపారు. రాజమహేంద్రవరం, విద్యానగర్ లోని క్యాంప్ సైట్ లో భువనేశ్వరిని కలిసి తమ మద్దతు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి, మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసిన చంద్రబాబు పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్ల ద్వారా తమ ఊర్లలోని యువత కూడా శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించారని చెప్పారు. పార్టీ ఆవిర్భావం నుండి చంద్రబాబు అరెస్టు దాకా తమకు నిత్యం అండగా నిలుస్తున్న మహిళల రుణం తీర్చుకోలేనిదని భువనేశ్వరి అన్నారు. కేసులు పెడతామని పోలీసులు బెదిరిస్తున్నా ధైర్యంగా మహిళలు ముందుకు వచ్చి చంద్రబాబు కోసం పోరాడుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

















మూర్ఖత్వంతో మంచితనానికి సంకెళ్లు వేశారు

# చంద్రబాబు అరెస్టుతో జగన్ రెడ్డి అరాచకం పరాకాష్టకు చేరింది

- వచ్చే ఎన్నికల్లో వైసీపీ కనుమరుగు కావడం తథ్యం
- యువతకు ఉద్యోగాలిచ్చేలా స్కిల్ ప్రాజెక్టును చంద్రబాబు ఏర్పాటు చేశారు
- చంద్రబాబుపై కక్షతో స్కిల్ ప్రాజెక్టును జగన్ రెడ్డి కిల్ చేస్తున్నాడు
- చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 15వ రోజు నిరసన కార్యక్రమాలు

అమరావతి చైతన్యరథం: నారా చంద్రబాబు నాయుడు నిద్ర లేచాక తొలి ఆలోచన, నిద్రపోయే ముందు చివరి ఆలోచన రాష్ట్ర అభివృద్ధే.. అటువంటి అభివృద్ధి కాముకుడు, విజనరీ నాయకుడిపై జగన్ రెడ్డి కక్షగట్టి తప్పుడు కేసు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నాడని తెలుగుదేశం పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టుపై కేసు పెట్టి రెండేళ్లు గడుస్తున్నా ఇంత వరకు రూపాయి అవినీతి కూడా నిరూపించలేదు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 42 స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను పరిశీలించలేదు. కానీ అవినీతి జరిగిపోయిందంటూ మంత్రులు ఎమ్మెల్యేలు పచ్చి అబద్ధాలతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు. చంద్రబాబు కృషి ఫలితంగా సుమారు మూడున్నర లక్షల మంది యువత శిక్షణ పొంది లక్షల వేతనాలతో ఉద్యోగాలు పొందినా, ఇంకా అవినీతి అనడానికి జగన్ రెడ్డి ముఠా సిగ్గుపడాలి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేపట్టిన 'బాబుతో నేను' కార్యక్రమాలు 15వ రోజు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగాయి. నారా చంద్రబాబు నాయుడు క్షేమంగా విడుదల కావాలని కోరుతూ రాజమహేంద్రవరంలోని చర్చిపేట సెయింట్స్ పాల్స్ లూథరన్ చర్చిలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. రాజానగరం నియోజకవర్గం సీతానగరంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసు, ఆదిరెడ్డి భవానీ పాల్గొన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో చంద్రబాబు బాల్య స్నేహితులు పాల్గొన్నారు. మా స్నేహం మీద ఒట్టు చంద్రబాబు అలాంటివారు కాదు. కష్టం విలువ తెలిసిన మనిషిపై నిందలేస్తున్నారు. మూర్ఖత్వంతో మంచితనానికి మచ్చ వేయాలని ప్రభుత్వంలో ఉన్నవారు ప్రయత్నిస్తున్నారు. ప్రజలకు సేవ చేయడం తప్ప నీతి మాలిన రాజకీయాలు తెలియని చంద్రబాబుపై నిందలేసి అరెస్టు చేయడం దుర్మార్గమంటూ కన్నీటి పర్యంతమయ్యారు. రేపల్లె నియోజకవర్గంలో మత్స్యకారులకు చంద్రబాబు అందించిన పరికరాలతో ప్రదర్శన ఏర్పాటు చేసి వినూత్నంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మైదుకూరు నియోజకవర్గంలో ఇంఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్షలో భాగంగా కళ్లకు గంతలు కట్టుకుని టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. కొవ్వూరు మండలంలో టీడీపీ నేతలు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు జనసేన నాయకులు టీవీ రామారావు, మహిళా నాయకులు, కార్యకర్తలు మెడకు ఉరి బిగించుకుని నిరసన ద్వారా మద్దతు తెలిపారు. పాణ్యం నియోజకవర్గంలో ఇంఛార్జి గౌరు చరితారెడ్డి ఆధ్వర్యంలో చెవిలో పువ్వులు పెట్టుకుని జగన్ రెడ్డి ప్రజల చెవిలో అబద్ధాలతో పువ్వులు పెడుతున్నాడని చెబుతూ నిరసన తెలిపారు. నూజివీడు నియోజకవర్గంలో ఇంఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ముసునూరు మండలం, గుడిపాడు, వలసపల్లి గ్రామాల నల్ల చెరువులో పార్టీ కార్యకర్తలు, జనసేన నాయకులతో కలిసి జల దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జి విజయబాబు, 43వ వార్డు ప్రెసిడెంట్, జిల్లా పార్లమెంటరీ పార్టీ వైస్ ప్రెసిడెంట్ బొడ్డేటి మోహన్ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఐసు గడ్డలపై నిలబడి జగన్ రెడ్డికి ఆ దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలంటూ దేవుడిని కోరుకుంటూ నిరసన చేపట్టారు. చంద్రబాబును అక్రమ కేసులో అరెస్టు చేశారంటూ జంగారెడ్డిగూడెంలో ఏలూరు కలెక్టర్ నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు పిర్యాదు చేశారు. కురుపాం నియోజకవర్గంలో ఇంఛార్జి తొయ్యక జగదీశ్వరి ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. మాడుగుల నియోజకవర్గంలో ఇంఛార్జి పివిజి కుమార్ ఆధ్వర్యంలో జల దీక్ష నిర్వహించారు. అనంతపురం పట్టణంలోని రుద్రంపేట పంచాయతీ నుండి రామ్ నగర్ బ్రిడ్జి వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పాళ్ల సాంబయ్య పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వద్ద గల శ్రీ అభయ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయం నందు చండీయాగం, రాజశ్యామల యాగాలను నిర్వహించారు. నెల్లూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను మాజీ కేంద్ర మంత్రి వర్యులు శ్రీమతి పనబాక లక్ష్మి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి , కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి ,గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఇంఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, తాళ్ళపాక రమేష్ రెడ్డి, అనురాధలు సందర్శించారు. యూనివర్సిటీలో వున్న కంప్యూటర్స్, టేబుల్స్ , ట్రైనింగ్ సెంటర్ లో వున్న పరికరాలను, నూతన భవనాన్ని పరిశీలించారు. టీడీపీ శ్రేణులు అనంతపురంలో భారీ నిరసనలు చేపట్టారు. దార్శనికా క్షమించు.. మా తప్పు మన్నించు అంటూ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. రుద్రంపేట సర్కిల్ నుంచి ప్రజాస్వామ్య పరిరక్షణ ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో టీడీపీ, సీపీఐ, జనసేన నేతలు పాల్గొన్నారు. రుద్రంపేట సమీపంలో కమ్మ భవన్ను పోలీసులు చుట్టుముట్టడంతో కొంత మంది నాయకులను గృహనిర్బంధం చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 4వ డివిజన్ వెటర్నరీ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ వాసులతో వెటర్నరీ కాలనీ పార్కు వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాకర్స్, కాలనీల వాసులు, మహిళలు వచ్చి చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ సంతకాలు చేశారు. కాకినాడ సిటీలో వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మోకాళ్లపై కూర్చుని అర్ధనగ్న నిరసన చేపట్టి సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.
























చైతన్యరథం

# జగన్ రెడ్డి గానుగెద్దులా ఐపీఎస్, ఐఏఎస్‌లు ?

జగన్ రెడ్డి ఆదేశాలకు తలొగ్గి గాను గెద్దుల్లా పని చేస్తున్నారు ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ లు అధికారులు, తాడేపల్లి ప్యాలెస్ నుంచి అదేశాలు రావడమే తరువాయి సీఐడీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పై కేసులు పెట్టడానికి పరుగెత్తుకు వస్తున్నారు. అమరావతిలోని అన్ని రోడ్లను కలుపుతూ ఇన్నర్ రింగ్ రోడ్డు వేయాలని గత తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయించింది. కానీ నిర్ణయించడం తప్ప రోడ్డు వేయలేదు. కనీసం దాని కోసం భూ సేకరణ కూడా చేయలేదు. రోడ్డే లేకుండా రూ.2 వేల కోట్ల కుంభకోణం అంటూ ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి మెప్పు కోసం ఆయన ఆదేశాలతో ఆధారాలు లేకుండా ఊహలతో సిఐడి అధికారులు కేసులు పెడుతున్నారు. ముఖ్యమంత్రి తలుచుకుంటే కనీస ఆధారాలు లేకపోయినా ఎవరిపైన అయినా కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధించవచ్చునని జగన్మోహన్ రెడ్డి రుజువు చేసారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతికి పాల్పడ్డారంటూ ఆరోపించి ఏ ఆధారాలు చూపకుండా ఆయనను రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో నిర్బంధించారు. మళ్ళీఇప్పుడు స్కిల్ డెవలప్ కేసులోఅరెస్టు అయి జ్యూడిషియల్ రిమాండ్‌లో వున్న చంద్రబాబుపై ఇన్నర్ రింగ్ రోడ్డ్ ఎలైన్ మెంట్ కేసులో సిఐడి అధికారులు పీటీ వారంట్ దాఖలు చేశారు. దానిపై విచారణ జరుగుతుండగానే సంభందం లేకుండా ఇన్నర్ రింగ్ రోడ్డ్ కేసులో లోకేష్ ను నిందితుడుగా చేర్చారు.ఒక దాని తర్వాత మరొకటి అన్నట్లు అక్రమ కేసులు పెట్టి చంద్రబాబును,లోకేష్ లను ప్రజల్లోకి వెళ్లకుండా చెయ్యడమే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం కుట్రలకు తెరలేపింది. ఇన్నర్ రింగ్ రోడ్ విషయంలో సీఐడీ మోపిన కేసుపై తెలుగు దేశం పార్టీ సవివర నివేదిక విడుదల చేసింది. సీఐడీ తప్పుడు ఆరోపణలకు నిర్దిష్టంగా సమాధానాలిచ్చింది. ఇది రాజకీయ ప్రేరేపితం,కల్పితం తప్ప వాస్తవాల ఆధారంగా పెట్టిన కేసు కాదని స్పష్టం అవుతుంది.ఊరూ పేరూ లేనివారి తరపున థర్డ్ పార్టీ ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయవచ్చా? అలా అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నిర్ణయం వల్ల తమకు నష్టం జరిగిందని ఎవరైనా ఫిర్యాదు చేస్తే కేసు పెడతారా? వాటి వల్ల అయాచితంగా లబ్ధి పొందిన వారు ఎవరో నిర్ధారించకుండా కేసులు పెట్టుకుంటూ పోతే అధికార యంత్రాంగం పనిచేయగలదా? స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోగలదా? పరిపాలన పక్కన పెట్టి చంద్రబాబు,లోకేష్ లను ఏయే కేసులలో ఇరికించేందుకు,కేసులను శోధించడమే జగన్ ప్రభుత్వం దినచర్యగా మారింది.

ఇన్నర్ రింగ్ రోడ్డులో అక్రమాలు జరిగాయంటూ ఏపీ సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ప్రజా రాజధాని నగర నిర్మాణానికి సింగపూర్‌కు చెందిన ప్రభుత్వ సంస్థ మాస్టర్‌ప్లాన్ ఇచ్చింది. ఆ తర్వాత రాజధాని నగర ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్‌ఆర్) కోసం సీఆర్‌డీఏ ఆరు నెలలకు పైగా సంప్రదింపులు జరిపింది. ఐఆర్‌ఆర్ అలైన్‌మెంట్ పూర్తి పారదర్శకంగా జరిగింది. దాదాపు 1100 మందిని సంప్రదించి వారి అభిప్రాయాలు క్రోడీకరించి రూపొందించారు. అయినా ముఖ్యమంత్రి జగన్ మెప్పుకోసం ఆళ్ల రామకృష్ణారెడ్డి నిరాధార అసంబద్ధ ఆరోపణలతో సిఐడి కి ఫిర్యాదులు చేస్తూనే వున్నారు. అమరావతిని అటకెక్కించి,మాస్టర్ ప్లాన్‌ను తుంగలో తొక్కారు. గీతల్లోనే వున్నఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌పై అక్రమాలు జరిగాయని చంద్రబాబుపై ప్రభుత్వం సీఐడీ కేసు పెట్టడం చూస్తే జగన్ రెడ్డి ఎంత కక్షతో రగిలి పోతున్నారో అర్థం అవుతుంది. ఇంతవరకు ఇన్నర్ రింగ్‌రోడ్డు విషయంలో వచ్చిన ఆరోపణలు లేవు. ప్రజల నుంచి వ్యతిరేకత అసలే లేదు. గతంలో అలైన్‌మెంట్ నిర్ణయించినప్పుడు గానీ. ఆ తర్వాత గానీ వచ్చిన అభ్యంతరాలు కూడా లేవు. అక్రమ కేసులకు ఆంధ్రప్రదేశ్ సిఐడి కార్యాలయం అడ్డాగా మారింది. సిఐడికి గాలి పోగేసి గాలి కేసులు పెట్టడం అలవాటుగా మారింది. కేసులు పెట్టడానికి ఏమి దొరక్క ఇన్నర్ రింగ్ రోడ్డులో అక్రమాలు,అవినీతి అంటూ మరొక నాటకానికి శ్రీకారం చుట్టారు. అధికారపార్టీ ఫిర్యాదు చెయ్యడమే ఆలస్యం విచారణ లేకుండా ప్రతిపక్షాన్ని వేధించడమే లక్ష్యంగా పని చేస్తుంది సిఐడి. అమరావతి కోసం పైసా ఖర్చు లేకుండా దాదాపు 30 వేల ఎకరాలను సమీకరించడం ప్రపంచ చరిత్రలోనే మొదటిసారిగా జరిగిందని దేశ వ్యాప్తంగా ప్రశంసించారు. చంద్రబాబు ఆ పని చేశారు కనుక రాజధానిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ పేరిట భూ కుంభకోణం జరిగిందన్న ప్రచారాన్ని ఎత్తుకున్నారు. సీఐడీ అధికారులు ఏదో ఒక కేసు నమోదు చేయడం, దానిపై చంద్రబాబు కోర్టులను ఆశ్రయించవలసి రావడం జరుగుతూనే ఉంటుంది. అత్యున్నత మైన ఐ.పి.ఎస్‌ల, ఐ.ఏ.ఎస్‌ల వ్యవస్థ జగన్ రెడ్డి ఇంటి ముందు గానుగెద్దులుగా పనిచేస్తున్నారు. అఖిలభారత సర్వీస్ అధికారుల్లో విలువలు క్షీణించి ముఖ్యమంత్రి అభీష్ట కామ్యార్థ సిద్ధి కోసం గులాం గిరి చేస్తున్నారు. ముఖ్యమంత్రి మెప్పు కోసం అత్యున్నత వ్యవస్థను ప్రతిష్ఠను దిగజార్చారు. అఖిలభారత సేవల చట్టం ప్రకారం ఈ అధికారులకు విశేషాధికారాలు వున్నాయి. అఖిల భారత సర్వీసు అధికారులు సర్వీసులో చేరే ముందు రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవిస్తామని ప్రమాణం చెస్తారు.కానీ నేడు ప్రజాప్రయోజనాలు.రాష్ట్ర ప్రయోజనాలు పరిరక్షిస్తూ,నిజాయితీతో రాజ్యాంగ నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని ఐ.ఏ.ఎస్‌లు, ఐ.పి.ఎస్‌లు గుర్తించడం లేదు. అఖిలభారత సర్వీసు అధికారులకు రాజ్యాంగ నిర్మాతలు కల్పించిన హక్కులు, అధికారాలు సామాన్యమైన వి కావు. ముఖ్యమంత్రి స్థాయిలో నిర్ణయం తీసుకొన్నా అడ్డుపడే అధికారం బిజినెస్ రూల్స్ రూపంలో ఐ.ఏ.ఎస్ లకు దఖలు పడింది. నిబంధనలు ఒప్పుకోవంటు ముఖ్యమంత్రుల పార్మెంటునే సున్నితంగా తిరస్కరించిన అధికారుల శకం అంతరించి రాజకీయ బాసులతో కలసి అవినీతి మడుగులో ఈదులాడటం,ప్రతిపక్షాలను వేధించడం, సభలను అడ్డుకొనే సంతతి నేడు ప్రజాస్వామ్య నవనాడులను కదలబారుస్తుంది. కానీ ఎన్నడూ లేని విధంగా ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్‌లు జగన్ ప్రభుత్వానికి వీర విధేయత చూపించి వీర గంధాలు పూస్తున్నారు. ఏ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను ఇంత నీచంగా వాడుకొన్న పరిస్తితి కూడా లేదు.ఆంధ్రప్రదేశ్ అస్త వ్యస్తమైంది, ఆర్థికంగా దివాళా తీసింది. పాలన పరంగా చిన్నా భిన్నం అయింది.రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్‌ను బలి పెడుతున్న ప్రభుత్వానికి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సహకరిస్తున్నారు. సొంత ప్రయోజనాలకోసం నెలబారుగా వ్యవహరించి అత్యున్నత అఖిల భారత సర్వీస్ వ్యవస్థకు తలవంపులు తేవడం మానుకోవాలి. ముఖ్యమంత్రి మెప్పుకోసం అత్యున్నత వ్యవస్థ ప్రతిష్టను దిగజార్చుతున్నారు. అఖిల భారత సర్వీస్ అధికారుల సంఘం కూడా దిగజారిన ప్రస్తుత వ్యవస్థ పనితీరును చక్కదిద్దడానికి ప్రయత్నించాలి.

నిబద్ధతతో పనిచేసే యంత్రాంగం అంతరించి స్వామి కార్యంతో పాటు స్వకార్యాన్ని సాధించుకొంటు తరిస్తున్నారు. ప్రతిష్టాత్మక సివిల్.సర్వీస్ వ్యవస్థలో రుగ్మతలు రూపు మాపి. విలువలు పునరుద్ధరించాలని. తాము కోల్పోయిన ప్రజా విస్వాసాన్ని పునరుద్ధరించుకొవాలని, దాపరికం లేని విధానాలు అవలంభించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శుల ఢిల్లీ సదస్సు తీర్మానించి ఎన్నో ఏళ్ళు గడిచింది ,ప్రభుత్వానికి చుక్కానిగా వ్యవహరించవలసిన పౌరసేవల సివిల్ సర్వీస్ అధికారుల వ్యవహర శైలి మార్చి వ్యవస్థనే రాజకీయ సాధనంగా దిగజార్చిన వైనం తాలుకా దుష్పలితాలు జగన్ పాలనలో కళ్ళకు కదుతున్నాయి.అధికారులు రాజకీయ దినుసులు గా మారడం వల్లనే పాలనలో నైతిక ప్రమాణాలు దిగజారాయి.నేడు జగన్ పాలనలో ఐ.ఏ.ఎస్‌ల, ఐ.పి.ఎస్‌ల ప్రతిష్టకు గ్రహణం పట్టించారు. జగన్ పాలనలో పౌరసెవలు రాజకీయ సర్వీసులుగా మారిపొయిన వాస్థవాలు ఎన్నో కళ్ళకు కదుతున్నాయి.ఒత్తిళ్లను ప్రతిఘటించ లేని ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ సర్వీస్ లో కొనసాగడం వల్ల ఎవరికీ ప్రయోజనం. ప్రజల.రాష్ట్ర ప్రయొజనాల కొరకు కాకుండా తమ ప్రయొజనాలె పరమావధిగా వ్యవరించడం అఖిల భారతసర్వీస్ వ్యవస్థకే అవమానకరం. పాలకులకు గులాంగిరి చెసే బదులు ప్రజలకు.విధేయులుగా వుంటే ఐ.ఏ.ఎస్,ఐ.పి.ఎస్ అధికారులను ఎవరూ ఏమి చెయ్యలెరు.వారి ప్రతిష్ట కూడా పెరుగుతుంది.

ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్‌లు అధికారులు. గతంలో ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులుపై పెత్తనం చెయ్యడానికి రాజకీయ నాయకులు భయపడే వారు.ఆ యా అధికారులు కూడా నిబద్ధత తో నిజాయితీగా ప్రజల కోసం కష్ట పడేవారు.ఇప్పుడు పోస్టింగులు కోసం అడ్డమైన పనులు చెయ్యడానికి కూడా ఆలిండియా సర్వీస్ అధికారులు వెనకాడటం లేదు. కీలక పోస్టింగ్‌ల కోసం పాలకుల అడుగులకు మడుగులోత్తే వారి సంఖ్య పెరిగిపోతుంది. ఫలితంగానే ప్రతిపక్షాలపై కక్ష సాధించేందుకు ప్రభుత్వానికి ఉపయోగ పడుతున్నారు. తన పేరిట జీఓలు జారీ చేసే అధికారాన్ని ప్రభుత్వ కార్యదర్శులైన ఐ.ఏ.ఎస్‌లకు గవర్నర్ వ్యవస్థ కట్టబెట్టడం వారిపై వున్న నమ్మకానికి నిదర్శనం.తమపై అంతటి నమ్మకంతో అధికారం కట్టబెట్టిన విషయాన్ని ఐ.ఏ.ఎస్‌లు విస్మరించడం ఎంతవరకు సమంజసం? ముఖ్యమంత్రి చెప్పాడని నిబంధనలకు విరుద్ధంగా జీఓలు జారీచేసే పక్షంలో అందుకు ఐ.ఏ.ఎస్ అధికారులు ఎందుకు? సాధారణ ఉద్యోగులు కూడా సరిపోతారు కదా? జగన్ పాలనలో ఐ.పి.ఎస్‌లు, వైపీఎస్‌లుగా, ఐ.ఏ.ఎస్‌లు అయ్యా ఎస్‌లుగా మారిపోయ్యారు.ప్రభుత్వం ఇష్టానుసారం, అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి మెప్పు కోసం అత్యున్నత ఐ.ఏ.ఎస్ అధికారి నెలబారుగా వ్యవహరించడం భాధ్యతా రాహిత్యం.ప్రజలకు విధేయు లుగా వుండాల్సిన అధికారులు పాలకులకు విధేయు లుగా మారడం వల్లనే జగన్ పాలనలో ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్‌ల పనితీరు పూర్తిగా మసక బారింది.

ఐ.ఏ.ఎస్ అధికారులను కోర్టుకు పిలిపించడమే కాదు న్యాయస్థానం జైలు శిక్షలు విధించింది. తమ ఆదేశాలను లెక్క చెయ్యని అధికారులు పై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగి పోయి తప్పులు చేస్తూ హైకోర్టుతో చీవాట్లు తిని, శిక్షలు వేయించుకొని అఖిలబారత సర్వీసుల వ్యవస్థను చులకచేశారు.ఆ మధ్య రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా సరిగా అమలు అయ్యేలా చూడాలని కూడా రాష్ట్ర డీజీపీని కూడా హైకోర్టుకు పిలిపించి విజ్ఞప్తి చేయాల్సి వచ్చింది.పోలీసు అధికారులు,అధికారుల్లా కాకుండా జగన్ జేబు సంస్థగా మారడం వల్లనే ఈ దుస్థితి. పోలీసు వ్యవస్థను అదుపు చెయ్యలేకపోతే డిజిపి రాజీనామా చేయాలని కూడా హైకోర్టు వ్యాఖ్యానించింది. గతంలో కూడా అధికారంలో వున్న పార్టీలకు ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్‌లు అనుకూలంగా వ్యవహరించడం సహజమే.కానీ ఎన్నడూ లేని విధంగా ఐ.ఏ.ఎస్ ,ఐ.పి.ఎస్‌లు జగన్ ప్రభుత్వానికి వీర విధేయత చూపించి వీర గంధాలు పూస్తున్నారు. ఏ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను, ఐ.ఏ.ఎస్‌ల వ్యవస్థను ఇంత నీచంగా వాడుకొన్న పరిస్తితి కూడా లేదు. ఆంధ్రప్రదేశ్ అస్త వ్యస్తమైంది, ఆర్థికంగా దివాళా తీసింది. పాలన పరంగా చిన్నా భిన్నం అయింది. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్‌ను బలి పెడుతున్న ప్రభుత్వానికి ఐ.ఏ.ఎస్ అధికారులు సహకరిస్తున్నారు. ఐ.ఏ.ఎస్ అధికారులు అధికార పార్టీ నాయకుల ఆదేశాలను గుడ్డిగా ఆచరించే విధానానికి స్వస్తి చెప్పి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలి. సొంత ప్రయోజనాలకోసం నెలబారుగా వ్యవహరించి అత్యున్నత అఖిల భారత సర్వీస్ వ్యవస్థకు తలవంపులు తేవడం మానుకోవాలి. ముఖ్యమంత్రి మెప్పుకోసం అత్యున్నత వ్యవస్థ ప్రతిష్టను దిగజార్చ కండి. .అఖిల భారత సర్వీస్ అధికారుల సంఘం కూడా దిగజారిన ప్రస్తుత వ్యవస్థ పనితీరును చక్కదిద్దడానికి ప్రయత్నించాలి. రానున్న రోజుల్లో ప్రభుత్వం మారితే ఐపిఎస్ లు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

# అరాచకం అధికమైతే.. తిరుగుబాటు తీవ్రమవుతుంది

## - జగన్ రెడ్డి పెట్టిన అక్రమ కేసులపై ప్రజా చైతన్యం మొదలైంది

## - నిస్సిగ్గు జగన్ నాయకత్వాన్ని నామరూపాల్లేకుండా చేస్తామన్న వర్ల కుమార్ రాజా



పామర్రు చైతన్యరథం: రూపాయి కూడా అవినీతి జరిగినట్లు నిరూపించకుండా.. చంద్రబాబుపై రాజకీయ కక్షలో భాగంగా అక్రమ కేసు పెట్టి అరెస్టు చేశారు. ఈ విషయాన్ని రాష్ట్రంలోని ప్రజలంతా గుర్తించారు. అరాచకం, అణచివేత అధికమైతే తిరుగుబాటు తీవ్రంగా ఉంటుందని, జగన్ రెడ్డి దుర్మార్గ పాలనపై తిరుగుబాటు మొదలైందని పామర్రు నియోజకవర్గ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ పామర్రు మండలం పసుమర్రు గ్రామంలో 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. జనాగ్రహం ముందు నిలబడలేక పిచ్చి చేష్టలు, నియంత పోకడలు అనుసరిస్తున్నాడు. చంద్రబాబును అక్రమ కేసులో అరెస్టు చేసి వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు టపాసులు కాల్చి పైశాచిక ఆనందం పొందారు. జగన్ రెడ్డి ఆయన ముఠా చేస్తున్న అరాచకాలకు వేలాది మంది ప్రజలు బలైపోయారు. దోపిడీకి బ్రాండ్ అంబాసిడర్ లాంటి జగన్ రెడ్డి.. చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు చేయడం హాస్యాస్పదం అంటూ ప్రజలు హేళనచేస్తున్నారు. జగన్ రెడ్డి లాంటి నియంతకు ఓటేసినందుకు సిగ్గుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు, పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ , రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, గొట్టిపాటి లక్ష్మీ దాస్,మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, కృష్ణ జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్, బొప్పన కోటేశ్వరరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు ఉబ్బవరపు రాజేష్, ప్రధాన కార్యదర్శి కర్రే ప్రసన్న, పెరిసేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చెరుకూరి మురళి,తోట్లవల్లూరు మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం, పెదపారుపూడి మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, మండల పార్టీ కార్యదర్శి ఈడే నాని, పామర్రు టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జన్ను శోభన్ బాబు, రాష్ట్ర తెలుగుయువత నాయకులు పానుగంటి సందీప్, రాష్ట్ర డ్వాక్రా మహిళ పువ్వాడ ఉషారాణి, పార్లమెంట్ సెక్రటరీ దాలిపర్తి ప్రసాద్ ,జక్కా శ్రీనివాసరావు,మైనేని నరేంద్ర, క్లస్టర్ హెడ్ జన్ను నాగ మురళి, గ్రామ సర్పంచ్ కాకి నాగేంద్రం, సీనియర్ నాయకులు సాంబశివరావు, వాసు బాబు, రావి సుబ్బారావు,చాపరాల రమణ, సూరపనేని అక్కబాబు, నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు కేదరాశిపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ తెలుగు మహిళలు పద్మజ, నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు లాజరస్, కాకాని సుధారాణి, చలసాన్ని దివ్య, ఈదుపుగంటి లక్ష్మీశ్రీ, చాట్ల పున్నమ్మ, గంగా భవాని, సరోజిని, ఉషా రాణి, గుత్తికొండ పద్మావతి, బోయిన కావ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఏ తప్పు చేయలేదు... ఈ విషయం ప్రజలందరికీ తెలుసు



## మచిలీపట్నంలో కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో భారీ కొవొత్తుల ర్యాలీ

మచిలీపట్నం (చైతన్యరథం): చంద్రబాబు తప్పుచేయలేదని ఈ విషయం ప్రజలందరికీ తెలుసునని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. సిల్క్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా యువతకు ఉచిత శిక్షణ కల్పించడమే చంద్రబాబు చేసిన నేరమా? అని ప్రశ్నించారు. టీడీపీ అధినేత అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం మచిలీపట్నంలో టీడీపీ ఆధ్వర్యంలో భారీ కొవొత్తుల ర్యాలీ నిర్వహించారు. "ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం... బాబుకు తోడుగా మేము సైతం" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... చంద్రబాబుపై వాస్తవాస్తలేంటో తెలుసుకోకుండానే జైల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏం తప్పు చేశారో ఇప్పటివరకు నిరూపించలేకపోయారన్నారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో శిక్షణ పొందినయువత లక్షలు సంపాదిస్తున్నారని తెలిపారు. చంద్రబాబుకు సంఘీభావంగా రోడ్డెక్కుతున్న వారిపై పోలీసులు దుర్మార్గంగా ప్రవరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మళ్లీ సీఎం అయితేనే... రాష్ట్రాభివృద్ధి జరుగుతోందన్నారు. అరెస్టులు, అంక్షలకు భయపడకుండా న్యాయం కోసం పోరాడాలని ప్రజలకు కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి జగన్‌రెడ్డి సంకెళ్లు



## పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వినూత్న రీతిలో నిరసన

పుట్టపర్తి (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. చేతులకి సంకెళ్లు వేసుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా అందోళన చేపట్టారు. "ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం... బాబుకు తోడుగా మేము సైతం" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ... జగన్ రెడ్డి అధాకారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేస్తున్నారని అన్నారు. అధారాలు లేని కేసులో చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టారని మండిపడ్డారు. స్కిల్ దెలవలప్మెంట్ పథకంలో ఎలాంటి అవినీతి లేకపోయినా చంద్రబాబును అరెస్ట్ చేశారని, ప్రతిపక్ష పార్టీలను కేసుల పేరుతో వేధిస్తున్నారని అన్నారు. అంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్షాలతో పాటు సామాన్యుల గొంతును నొక్కే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని అన్నారు. ప్రభుత్వం దగ్గర ఎటువంటి ఆధారాలు లేవని, న్యాయం అలస్యం అవుతుందే తప్ప, న్యాయం తప్పకుండా జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ ఆయనకి సంఘీభావంగా నిరసనలు తెలుపుతున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో ఓటమి భయంతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని ఈ కేసులో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని పల్లె రఘునాథరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బచ్చల పుల్లయ్య, సిపిఐ నాయకులు వేమయ్య, టీడపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిల్క్ డెవలప్‌మెంట్ సెంటర్లను సందర్శించే దమ్ము వైసీపీకి ఉందా?

**బహిరంగ చర్చకు వైసీపీ సిద్ధమా? అక్కడే లెక్కలు తెలుస్తాం - ప్రభుత్వానికి మాజీ మంత్రి సోమిరెడ్డి సవాల్**






నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద ఏర్పాటు చేసిన సెంటర్ల సందర్శనకు, బహిరంగ చర్చకు వైసీపీ సిద్ధమా? అని టీడీపీ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ చేశారు. మధ్యవర్తులుగా మేధావులను తీసుకురావచ్చునని, లేదా వైసీపీకి నచ్చిన వారిని తేవచ్చునని అన్నారు. దీనికి తెలుగు దేశం పార్టీ సిద్ధంగా ఉందన్నారు. అన్ని స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సెంటర్లకు మీడియాతో సహా వస్తే అక్కడే లెక్కలు తెలుస్తామన్నారు. ఈ బహిరంగ చర్చకు సాక్షి పేపరు, టీవీ వచ్చినా పర్వాలేదని తమకు అభ్యంతరం లేదని సోమిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ని స్థానిక వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, తాళ్ళపాక రమేష్ రెడ్డి, అనురాధలతో కలిసి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. యూనివర్సిటీ నందు వున్న కంప్యూటర్స్, టేబుల్స్, ట్రైనింగ్ సెంటర్ లో వున్న పరికరాలను, నూతన భవనాన్ని పరిశీలించారు. స్కిల్ డెవలప్మెంట్ కో-అర్డినేటర్ విజేతను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంత మందికి శిక్షణ ఇచ్చారు? ఎంతమందికి ఉద్యోగాలు లభించాయనే వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే అనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఇక్కడే డాక్టరేట్ తీసుకొని.. ఒక్కసారి కూడా మంత్రి కాకాణి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను పరిశీలించలేదని విమర్శించారు. సీఎం జగన్ కళ్ళలో ఆనందం కోసం స్కిల్ డెవలప్‌మెంట్ బోగస్ అని మంత్రి అంటున్నారని, దోపిడీ వాస్తవం అయితే, 9 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న కాకాణి ఎందుకు అపలేదని ప్రశ్నించారు. అవాస్తవమైన మాటలతో విద్యాసంస్థలపై నిందలు మోపుతున్నారని అయన మండిపడ్డారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ 34 పాలిటెక్నికల్, 6 ఇంజనీరింగ్ కాలేజీలు, కీయ మోటార్స్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్కిల్ దెవలప్‌మెంట్ సెంటర్లను అఖిలపక్షం పర్యటిస్తామంటే అనుమతివ్వడం లేదని మండిపడ్డారు. 2019లో దేశంలోనే స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఏపీకి మెదటి స్థానం వచ్చిందన్నారు. ఏ కంపెనీకి ఎంత ఇచ్చారన్నది అధికారంగా లెక్కల్లో ఉన్నాయన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో పరికరాలు, వసతులు, సామాగ్రి, నిర్మాణాలు ఆధారాలతో సహా ఉన్నాయని, లక్షలాది మంది పిల్లల జీవితాలను నాశనం చేస్తున్నారని, ఎర్రమట్టి తినడంతో మంత్రి తల పని చేయడంలేదని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## జగన్ రెడ్డి స్టేట్ స్పాన్సర్డ టెర్రరిజంతో లులూ విసిగిపోయింది

**- వైసీపీ దెబ్బకు హైదరాబాద్ తరలిపోయిన లులూ గ్రూప్**

**- ప్రభుత్వంపై మండిపడ్డ గంటా శ్రీనివాసరావు**



విశాఖ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మరోసారి మండిపడ్డారు. విశాఖలో 'లులూ'ను తరిమేశారు. మీకొక వందనం... ఇక్కడ ఉండలేం...అని చెప్పి వెళ్లిపోయినా 'లులూ'కు హైదరాబాద్‌లో ఘన స్వాగతం పలికారు. జగన్‌రెడ్డి "స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం"తో విసిగిపోయిన 'లులూ' అసలు ఏపీలో పెట్టుబడులే పెట్టమని చెప్పేసింది. మీ రివర్స్ పాలనతో విశాఖలో 5 వేల మంది యువతకి ఉపాధిని దూరం చేశారంటూ గంటా శ్రీనివాసరావు ట్విట్టర్ వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఓవైసీ వ్యాఖ్యలను సాక్షి వక్రీకరించింది**

## అవినీతి పునాదులపై ఏర్పడిన మీడియా సాక్షి



విశాఖ (చైతన్యరథం): అవినీతి పునాదులపైనా సాక్షి మీడియా ఏర్పడిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్ వ్యాఖ్యానించారు. బుధవారం నాడు తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... సాక్షి మీడియాలో ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీ నారా చంద్రబాబు నాయుడుని విమర్శించారని రాయడం శోచనీయంగా ఉంది. వాస్తవాలు తెలుసుకోకుండా లేని విషయాలు ఉన్నట్లు అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యలని సాక్షి వక్రీకరించింది. సాక్షికి ఉర్దూ బాషాపై ప్రావీణ్యం లేదు. ఏపీలో రెండే రెండు పార్టీలు ఉన్నాయి. అదృష్టవశాత్తు జగన్ ప్రభుత్వం వచ్చిందని ఓవైసీ చెప్పారు. జగన్మోహన్‌రెడ్డిని ఎలాంటి పరిస్థితుల్లోనూ నమ్మ కూడదని అసదుద్దీన్ ఓవైసీ చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో లీడర్ షిప్ క్వాలిటీ పెరగాలి. ఆ తర్వాత మాత్రమే ఏపీలో పోటీ చేద్దామని ఓవైసీ చెప్పారు. అసదుద్దీన్ ఓవైసీ చెప్పిన మాటలు ఒకటయితే సాక్షి మీడియా ఆయన వ్యాఖ్యలను వక్రీకరించి రాసింది. ఏపీలో జగన్ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రాదు. వైసీపీపై రోజురోజుకూ తీవ్ర వ్యతిరేకత పెరుగుతోంది. టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం. టీడీపీ ప్రభుత్వం వస్తే తప్పుడు కేసులు పెట్టించిన ప్రతి ఒక్కరిపై ప్రతికారం తీర్చుకుంటాం అని నజీర్ పేర్కొన్నారు.

### చంద్రబాబు అరెస్టుపై ప్రతి తెలుగువాడు స్పందిస్తున్నారు

# ఈ కుట్ర రాజకీయాలు ఇంకెన్నాళ్లో సాగవు: పరిటాల సునీత

- రాష్ట్రానికి మంచి చేయడమే చంద్రబాబు చేసిన తప్పా
- ఆత్మకూరులో ఘనంగా టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవం

రాప్తాడు (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుపై ప్రతి తెలుగువాడు స్పందిస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబును అరెస్టు చేసిన మీ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టిడిపి చేపట్టిన బాబుతోనే నేను అనే కార్యక్రమాన్ని ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రారంభించారు. ప్రతి పౌరునికి తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తి అంటూ... స్థానిక నాయకులు కలిసి ఇంటింటికి వెళ్లి కర పత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు అరెస్టు ఎంత కక్ష సాధింపుతో చేస్తున్నారన్న అంశాలను సునీత ప్రజలకు వివరించారు. స్కిల్ డెవలప్మెంట్ పేరుతో యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించడమే చంద్రబాబు చేసిన తప్పా అంటూ ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్రం కోసం చంద్రబాబు అహర్నిశలు కష్టపడ్డారని.. ఆయన కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి పనిచేశారన్నారు. అలాంటి వ్యక్తిపై కక్షగట్టి రాజకీయ దురుద్దేశంతో కేసుల్లో ఇరికించారన్నారు. అవినీతి కేసుల్లో నిండా మునిగిన



సీఎం జగన్ ఆ మరకలను చంద్రబాబుకు అంటించాలన్న ఉద్దేశంతో ఇలా చేశారని దీనిని ప్రజలంతా గమనించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మరోవైపు రాష్ట్రంలో పోలీసులు వైసీపీ ఆదేశాలలో పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు చేస్తున్న పనుల వల్ల మొత్తం వ్యవస్థకే పెద్ద పేరు వస్తుందన్నారు. చంద్రబాబు అరెస్టుపై రాష్ట్రమంతా నిరసనలు తెలియజేస్తుంటే పోలీసులు అక్రమ అరెస్టులతో అడ్డుకుంటున్నారని విమర్శించారు. తాను శాంతియుతంగా ఆమరణ దీక్ష చేస్తుంటే పోలీసులు బలవంతంగా ఆస్పత్రికి తరలించారన్నారు. కనీసం మహిళలన్న గౌరవం కూడా లేకుండా వ్యవహరించారన్నారు. అడుగడుగునా ప్రతిపక్షాలను అణచి వేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్న జగన్ ప్రభుత్వం ఇక ఎన్నో రోజులు ఉండదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు విర్రవీగుతున్న నాయకులందరికీ తగిన బుద్ధి చెబుతామన్నారు....

**ఆత్మకూరులో ఘనంగా టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవం**

ఆత్మకూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. మాజీ మంత్రి పరిటాల సునీత కార్యాలయాన్ని ప్రారంభించారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్, రిమాండ్ నుంచి విడుదల కావాలని వారి కుటుంబ సభ్యుల పేర్లపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల టీడీపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఇకనుంచి పార్టీ కార్యాలయం వేదిక నుంచి అన్ని కార్యక్రమాలు జరగాలని నాయకులకు కార్యకర్తలకు సునీత సూచించారు. చంద్రబాబు అరెస్ట్‌ను జనంలోకి తీసుకెళ్లేందుకు పనిచేయాలని ఆదేశించారు.

## గుంటూరులో తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నేతల వినూత్న నిరసన

### బాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ మెహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

గుంటూరు (చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుని ఖండిస్తూ గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మెహమ్మద్ నసీర్ అధ్వర్యంలో 13వ రోజు తెలుగుయువత, TNSF సారధ్యంలో హిందూ కాలేజ్ కూడలి వద్ద టీడీపీ కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలో యువత చొక్కాలు విప్పి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం నసీర్ మాట్లాడుతూ... చంద్రబాబును ఎటువంటి ఆధారాలు లేకుండానే కక్షపూరితంగా అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. పక్క రాష్ట్రంలోని యువత ఉపాధి అవకాశల్లో దూసుకుపోతుంటే మన రాష్ట్రంలోని యువత గంజాయికి బనిసలుగా మారుతున్నారని ఇందుకు జగన్ రెడ్డి ప్రభుత్వమే కారణమన్నారు. టీడీపీ హయాంలో యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో నాడు సిల్క్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సెంటర్ల ద్వారా 2.50 లక్షల మందికి ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే 75 వేల మందికిపైగా యువతకు ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. చంద్రబాబు ఐటీకి రోల్ మోడల్ గా నిలిస్తే... జగన్



వాలంటీర్లు, చేపల కోట్లు, మటన్ మార్టులకు రోల్ మోడల్ గా నిలుస్తున్నారని అన్నారు. నాలుగున్నరేళ్ల జగన్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రశ్నిస్తే కేసులు పెడుతూ దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతోందని సైకో పాలన పోయి... సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

## మూర్ఖత్వంతో వ్యవహరిస్తున్న జగన్ రెడ్డి

### - బడేటి చంటి ఆధ్వర్యంలో ఏలూరులో ప్రజాచైతన్య కార్యక్రమం



ఏలూరు (చైతన్యరథం): రాష్ట్రంలో పరిపాలనలో ఘోరంగా విఫలమైన సైకో ముఖ్యమంత్రి జగన్ వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని భావించి టిడిపి అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించి తన పబ్బం గడుపుకోవాలనుకోవడం మూర్ఖత్వమే అవుతుందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బడేటి చంటి ఎద్దేవా చేశారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఏలూరులో బడేటి చంటి ఆధ్వర్యంలో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఏలూరు పత్తేబాద రైతు బజార్లో పర్యటించిన ఆయన అక్కడ ఉన్న రైతులను, కొనుగోలుదారులను కలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులతో చంద్రబాబుపై అవినీతి మచ్చ వేసేందుకు ప్రయత్నిస్తున్న విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం టిడిపి ఇన్చార్జి బడేటి చంటి మాట్లాడుతూ చంద్రబాబుకు వివిధ వర్గాల నుంచి లభిస్తున్న మద్దతే ఆయన తప్పు చేయలేదనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలు కూడా తమకు తెలిసిన వాస్తవాలను మరో పదిమందికి చెప్పడం ద్వారా ప్రజా చైతన్యానికి సహకరించాలని బడేటి చంటి విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని విధాల నష్టపోయిన ప్రజలు అగ్నిపర్వతంలా రగిలిపోతున్నారని, ఆ అగ్నికి వైసీపీ ఆహుతి కాకతప్పదని ఆయన హెచ్చరించారు. ప్రపంచమంతా విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తుంటే ఈ శాడిస్ట్ ముఖ్యమంత్రిలో కొంచెం కూడా మార్పు రాకపోవడం అతని మానసిక పరిస్థితి ఏమిటో అర్థం అవుతుందన్నారు. నియంత పాలన చేస్తున్న జగన్ కు వచ్చే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదని బడేటి చంటి హెచ్చరించారు .

## చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు



రాజమండ్రి (చైతన్యరథం): టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఇటీవల కాలంలో అక్రమ అరెస్టు చేసి రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉంచిన నేపథ్యంలో బుధవారం జంగారెడ్డిగూడెంలో ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్నకుమార్ అధ్వర్యంలో నిర్వహించిన జగనన్నను చెబుదాం కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు,

### జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన టీడీపీ అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు

టీడీపీ నేతలు జిల్లా కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా శేషు కలెక్టర్‌తో మాట్లాడుతూ... కేంద్ర సర్వీసు నుంచి వచ్చిన మీరు జిల్లా ముఖ్య అధికారిగా ఉన్నారు కావున ప్రస్తుత రాష్ట్ర పరిస్థితి, చంద్రబాబు అక్రమ అరెస్టుపై తమరి ద్వారా రాష్ట్ర గవర్నర్, కేంద్ర హోంశాఖకు మా ఫిర్యాదును పంపించాలని కోరారు. ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పట్టెన్నపాలెం బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ తప్పక మీ ఫిర్యాదును పంపిస్తానని అలాగే బ్రిడ్జి నిర్మాణంపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బొబ్బర రాజ్ పాల్, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పాతూరి అంబెడ్కర్, గొల్లమందల శ్రీనివాస్, గంటా శ్రీను, కనుపర్తి ఆనంద్ కుమార్, భూసా సత్యనారాయణ, ఎస్ ఎస్ ఇస్మాయిల్, తడికల మోహన్, రాగాని రామకృష్ణ, రాగాని శ్రీను, కొంచడ ఉమా ప్రసాద్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, పులపాకుల విజయ్, సత్యనారాయణ యాదవ్, అన్నంరెడ్డి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## చీరాలలో ఎం.ఎం. కొండయ్య ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల నిరసన

చీరాల (చైతన్యరథం): చీరాల నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఎం.ఎం. కొండయ్య అధ్వర్యంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ విభిన్న ప్రతిభావంతులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కక్షపూరితంగా రిమాండ్ విధించటం, సిఐడి అధికారులు కావాలనే కేసును వాయిదాలపై వాయిదాలు వేస్తున్నారని అధారాలు చూపించకుండా కస్టడీ రోజులు పొడిగించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో ఎటువంటి అక్రమాలు లేకపోయినా అక్రమాలు చేశామని ఒప్పు కోవాలి వత్తిడి చేయటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగొంట్ల కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు పూదోట సునీల్, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు మామిడిపాక హరిప్రసాద్‌లు శిభిరాన్ని సందర్శించి చంద్రబాబు కడిగిన ముత్యమల్లె విడుదలౌతారని తెలిపారు. శాఖమూరి రమేష్‌బాబు, బందు గురన్న, ద్రోణాదుల అశోక్, నీలం జోషిబాబు, కంది వెంకటరెడ్డి,



గోగాన ఆదిశేషు, ఇండ్ల వాసు, షేక్ బాషిద్, ఎన్ పోలిరాజు, ఎస్ కె నాగేల్ మీరా, దండు పోలురాజు, వై.సుబ్బారావు, గంజి రాము, గోరిపాటి శ్రీను, గుంటూరు సుజాత, వడ్లమూడి రవి, కొట్టే శ్రీనివాసరావు, పి గోపి, ఎస్కే అంజనేయులు, జనసేన పార్టీ నుండి జి ఆదిశేషు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది వాట్సాప్ నెంబర్‌కి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలు ఒక ఫోటో జత చేసి పంపించగలరు

9618727040

# అధినేతకు అండగా.. అలుపెరగని పోరు

చైతన్యరథం



చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ విశాఖ సౌత్ లో డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమం చేపట్టిన గండి బాబ్జి



చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆళ్లగడ్డలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ శ్రేణులు



గాజువాకలో రిలే నిరాహార దీక్షతో భాగంగా ఎన్టీఆర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్యకర్తలు



చంద్రబాబు అక్రమ కేసుల నుంచి క్షేమంగా బయటపడాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గుండ లక్ష్మీదేవి



నిడదవోలులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బూరుగుపల్లి శేషారావు తదితరులు



మచిలీపట్నం నియోజకవర్గంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు



మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



పామర్రులో శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు వర్ల కుమార్ రాజా సంఘీభావం



చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ వైసీపీ నుంచి టీడీపీలోకి చేరుతున్న పలువురు వైసీపీ కార్యకర్తలు



నందిగామలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



శ్రేణులతో కలిసి నిరసన ర్యాలీ చేపట్టిన కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఆర్. మాధవి రెడ్డి



మైదుకూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కార్యకర్తలు



కొవ్వూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులకు మెడలో దండలు వేస్తున్న జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి



చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఉరివేసుకుని ఆందోళన వ్యక్తం చేస్తున్న టీవీ రామారావు



చంద్రబాబుపై ఉన్న అక్రమ కేసులు తొలగిపోవాలని అహోబిలంలో కొబ్బరికాయలు కొడుతున్న కార్యకర్తలు

# అధినేతకు అండగా.. అలుపెరగని పోరు




చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ రాయచోటిలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న రమేష్ రెడ్డి తదితరులు


సిల్క్ డెవలప్‌మెంట్‌లోని వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తున్న గన్నవరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు


మదనపల్లెలో రిలే నిరాహార దీక్ష లో భాగంగా ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ కార్యకర్తలు


చంద్రబాబు అక్రమ కేసుల నుంచి క్షేమంగా బయటపడాలని కోరుతూ కొండేపిలో సంతకం చేస్తున్న ఓ చిన్నారి


మైలవరంలో రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేస్తున్న దేవినేని ఉమామహేశ్వరరావు


అవనిగడ్డలో శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కు మద్దతు పలుకుతున్న మండలి బుద్ధప్రసాద్


పత్తికొండలో రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేస్తున్న కే.ఈ శ్యామ్ బాబు తదితరులు


కనిగిరిలో చంద్రబాబు మాస్కులు ధరించి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు, నాయకులు


తిరువూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న శావల దేవదత్ తదితరులు


జగ్గయ్యపేటలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తదితరులు


చంద్రగిరిలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న టీడీపీ నేతలు


నగిరిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు


కుప్పంలో అర్ధనగ్నంగా మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


చిత్తూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు


పలమనేరులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న పార్టీ కార్యకర్తలు

# అధినేతకు అండగా.. అలుపెరగని పోరు




గన్నవరంలో రిలే నిరాహార దీక్షకు జనసేన కార్యకర్తలు సంఘీభావం తెలుపుతున్న


విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ విజయబాబు ఆధ్వర్యంలో ఐస్ గడ్డలపై నిలుచోని నిరసన తెలుపుతున్న కార్యకర్తలు


నంద్యాలలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు


అనపర్తిలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి


ధర్మవరంలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ వాస్తవ పత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ కార్యకర్తలు


కోడుమూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


నూజివీడులో చెరువులో దిగి ఆందోళన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు


ఎమ్మిగనూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ కార్యకర్తలు నాయకులు



ఏలూరులో చంద్రబాబుకు తాతకు మద్దతుగా నేను సైతం అంటున్న బోసి నవ్వుల ఓ పసికందు


స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వాస్తవాలను తెలుపుతూ ధర్మవరంలో కరపత్రాల పంపిణీ చేపట్టిన పరిటాల శ్రీరామ్


హిందూపురంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న టీడీపీ కార్యకర్తలు



పెనుకొండ నియోజకవర్గంలో బీకే పార్థసారథి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


తాడికొండలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న తెనాలి శ్రావణ్ కుమార్


ఆదోనిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మీనాక్షీ నాయుడు


మాడుగులలో పీ.వీ.జీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జలదీక్ష చేపట్టిన టీడీపీ శ్రేణులు

# అధినేతకు అండగా.. అలుపెరగని పోరు




ఎమ్మిగనూరులో మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న బీ.వీ జయనాగేశ్వరరెడ్డి


పెనమలూరు నియోజకవర్గం తాడిగడపలో కాగడాల ర్యాలీ చేపట్టిన బోడే ప్రసాద్ తదితరులు


మడకశిరిలో సంతకాలు చేస్తున్న కార్యకర్తలు


విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



రాజంపేటలో నిరసన వ్యక్తంచేస్తున్న శ్రేణులు


కొత్తపేటలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో ఆందోళనకు దిగిన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాంజనేయులు, టీడీపీ కార్యకర్తలు


భీమిలిలో కోరడా రాజబాబు ఆధ్వర్యంలో తెలుగు మహిళల రిలే నిరాహార దీక్ష


చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని కోరుతూ పిడుగురాళ్లలోని జానపాడులో యాగం చేపట్టిన టీడీపీ శ్రేణులు


పిడుగురాళ్లలో నిరసన చేపడుతున్న శ్రేణులు


కాకినాడ ప్రత్తిపాడులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు


రామచంద్రాపురంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



చుండూరు మండలం వేటపాలెం మండలంలో రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నేతలు


రంపచోడవరంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


బనగానపల్లెలో శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న బీసీ జనార్ధన్ రెడ్డి

# అధినేతకు అండగా.. అలుపెరగని పోరు


మకవరపాలెంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు


రాజానగరంలో చేపట్టిన టీడీపీ రిలే నిరాహార దీక్ష కు సంఘీభావం తెలుపుతున్న మహిళలు


కాకినాడలో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టిన కార్యకర్తలు


సర్వసిద్ధి అనంత లక్ష్మీ ఆధ్వర్యంలో తెలుగు మహిళల ఆందోళన


విజయవాడ తూర్పులో నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న గద్దె అనురాధ


అనంతపురం అర్బన్ లో పరిటాల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీ


తిరువూరులో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



రాయదుర్గంలో శ్రేణుల కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిరసన


ఒంగోలులో దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో తెలుగు మహిళల రిలే నిరాహార దీక్ష


కొండపల్లిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న దేవినేని ఉమామహేశ్వరరావు


కావలిలో మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష


విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్రేణులు


నంద్యాలలో రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న భూమా బ్రహ్మానందరెడ్డి


దీక్ష చేపట్టిన శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న మాజీ మంత్రి నెట్టెం రఘురామ్


సత్తెనపల్లిలో రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

# గ్యాంగ్‌స్టర్ ఖలిస్తాన్ బంధాన్ని అణిచివేసేందుకు.. 50 ప్రాంతాలకు పైగా ఎన్ఐఏ దాడులు

న్యూఢిల్లీ: పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ ఎన్సీఆర్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లోని గ్యాంగ్ స్టర్లు, ఖలిస్తాన్ బంధుత్వానికి వ్యతిరేకంగా జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఐఏ) బుధవారం 50కి పైగా ప్రాంతాల్లో దాడులు చేసింది. ఉగ్రవాదులు, గ్యాంగ్‌స్టర్లు, డ్రగ్స్ డీలర్ల మధ్య సంబంధాన్ని తొలగించడానికి ఎన్ఐఏ నిరంతరం కృషి చేస్తోంది. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజర్ హత్యపై కెనడా, భారత్ మధ్య ఉద్రిక్తత కొనసాగుతున్న తరుణంలో ఎన్ఐఏ యొక్క ఈ చర్య జరిగింది. ఎన్ఐఏ బృందాలు 30 చోట్ల ఉన్నాయి. ఎక్కువగా పంజాబ్లో ఉన్నాయి. అదే సమయంలో, రాజస్థాన్లో 13, హర్యానాలో 4, ఉత్తరాఖండ్లో 2, ఢిల్లీ-ఎన్సీఆర్, యుపిలో ఒక్కొక్కటి చొప్పున దాడులు కొనసాగుతున్నాయి. ఎన్ఐఏ వర్గాల సమాచారం ప్రకారం, విదేశాల్లో ఉన్న ఖలిస్తానీ, గ్యాంగ్‌స్టర్‌లు భారతదేశంలోని గ్రౌండ్ వర్కర్లకు హవాలా మార్గాల ద్వారా డ్రగ్స్, ఆయుధాలను అందిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్-ఖలిస్థానీల ఈ నిధుల గొలుసును తొలగించడానికి ఎన్ఐఏ చర్య కొనసాగుతోంది.




ఎన్ఐఏ విచారణ ఖలిస్తాన్-ISI, గ్యాంగ్స్టర్ నెక్సస్‌పై అనేక ఇన్‌పుట్‌లను సేకరించింది. అరెస్టయిన గ్యాంగ్‌స్టర్లు, ఖలిస్తానీల విచారణలో గ్యాంగ్‌స్టర్-ఖలిస్తానీ అనుబంధాన్ని ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఆయుధాల సరఫరాతో పాటు విదేశీ నేల నుండి దేశ వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నట్లు వెల్లడైంది. ఎన్ఐఏ ఇప్పుడు ఖలిస్తానీ, విదేశీ గడ్డ నుండి పనిచేస్తున్న గ్యాంగ్‌స్టర్ మద్దతుదారులపై పెద్ద అణిచివేత ప్రారంభించింది. ఖలిస్తాన్ అంశంపై భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు బాగా పెరిగిన తరుణంలో ఎన్ఎస్ఐఏ ఈ చర్య తీసుకోవడం గమనార్హం. వాస్తవానికి జూన్‌లో కెనడాలో ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ కాల్చి చంపబడ్డాడు.

ఇటీవల, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మాట్లాడుతూ.. నిజ్జార్ కెనడా పౌరుడని, అతని హత్యలో భారతీయ ఏజెంట్ల ప్రమేయం ఉందని అన్నారు. దీని తర్వాత కెనడా కూడా భారత దౌత్యవేత్తను బహిష్కరించింది. అదే సమయంలో, భారతదేశం ఈ ఆరోపణలను అసంబద్ధంగా, ప్రేరణాత్మకంగా అభివర్ణించింది. న్యూఢిల్లీలోని కెనడా దౌత్యవేత్త కూడా ప్రతీకారం తీర్చుకుంటున్న సమయంలో బహిష్కరించబడ్డాడు. దీనితో పాటు కెనడియన్లకు వీసా సేవలను కూడా భారత్ నిషేధించింది.

# భారత్‌కు మరో గోల్డ్.. సిఫ్ట్ కౌర్ సమ్రా వరల్డ్ రికార్డ్!

న్యూఢిల్లీ: హాంగ్‌జౌలో బుధవారం జరిగిన ఆసియా క్రీడల్లో మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ వ్యక్తిగత ఈవెంట్లో భారత్‌కు చెందిన సిఫ్ట్ కౌర్ సమ్రా ఆధిపత్యం ప్రదర్శించి ప్రపంచ రికార్డు స్కోరుతో బంగారు పతకాన్ని గెలుచుకుంది, ఆషి చోక్సీ కూడా కాంస్య పతకాన్ని గెలుచుకోగలిగింది. తొలి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఫైనల్లో సిఫ్ట్ 469.6 పాయింట్లు సాధించింది. ఫైనల్లో గ్రేట్ బ్రిటన్కు చెందిన సియోనాడ్ మాకింతోష్ పేరిట ఉన్న 467.0 పాయింట్ల ప్రపంచ రికార్డుపై ఆమె 2.6 పాయింట్లు మెరుగుపడింది. క్వాలిఫయింగ్ రౌండ్లో సిఫ్ట్ సంయుక్తంగా ఆసియా రికార్డును కూడా నెలకొల్పింది. ఆషి 451.9 పాయింట్లతో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. రజత పతకాన్ని సాధించిన చైనా క్రీడాకారిణి కియోంగ్యు ఝెంగ్ (462.3) ఆమె కంటే 7.3 పాయింట్లు వెనుకబడి ఉండడంతో షిఫ్ట్ ఆధిపత్యాన్ని అంచనా వేయవచ్చు.



అంతకుముందు, మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ టీమ్ ఈవెంట్లో సిఫ్ట్, ఆషి మరియు మణిని కౌశిక్ కూడా రజత పతకాన్ని గెలుచుకున్నారు. 1764 మార్కులతో ఆషి, మణిని, సిఫ్ట్ త్రయం క్వాలిఫికేషన్లో రెండో స్థానంలో నిలిచారు. ఆతిథ్య చైనా మొత్తం 1773 పాయింట్లతో బంగారు పతకాన్ని కైవసం చేసుకోగా, దక్షిణ కొరియా 1756 పాయింట్లతో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. సిఫ్ట్, అష్ వరుసగా రెండు ఆరో స్థానాల్లో నిలిచి ఫైనల్కు చేరుకున్నారు. సిఫ్ట్ 594 పాయింట్లు సాధించింది. ఇది క్వాలిఫైయింగ్లో ఉమ్మడి కొత్త ఆసియా రికార్డు.. ఆసియా క్రీడల్లో భారత్ ఇప్పటి వరకు 5 బంగారు పతకాలు సహా 20 పతకాలు సాధించింది. మార్క్స్‌మెన్స్లో 3 స్వర్ణాలు, ఈక్వెస్ట్రియన్ టీమ్ ఈవెంట్లో ఒక బంగారు పతకం, భారత మహిళల క్రికెట్ జట్టు కూడా 1 బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.

# అంతరిక్షంలో అపార అవకాశాలు : ఇస్రో చీఫ్

భారత అంతరిక్ష రంగంలో అప్లికేషన్, సర్వీసులు, తయారీ విభాగాల్లో అపార అవకాశాలున్నాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ బుధవారం పేర్కొన్నారు. మనం అమృత్ కాలంలో అడుగుపెట్టిన క్రమంలో మన ఎకానమీలో స్పేస్ రంగం వాటా పెరిగిందని స్పష్టం చేశారు. ఇది కేవలం రాకెట్ల తయారీ, శాటిలైట్ల నుంచే కాకుండా భారత్‌లో అప్లికేషన్ల నిర్మాణం, సర్వీసులు, తయారీ విభాగాల నుంచి అపార అవకాశాలు, సామర్థ్యం అందివస్తున్నా యని తెలిపారు. ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఐమా)



50వ జాతీయ నిర్వహణా సమ్మేళనాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ సోమనాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. స్పేస్ రంగం ద్వారా చేపడుతున్న హైపర్‌లోకల్ వాతావరణ అప్‌డేట్ సేవలు, మ్యాప్ సర్వీసులు, రిమోట్ సెన్సింగ్, కమ్యూనికేషన్ అప్లికేషన్స్ వంటివి ముందుకు వచ్చిన తీరును ఉదహరించారు. ఈ దిశగా మనం సరైన ఇకోసిస్టమ్‌ను సృష్టిస్తున్నామని ఇస్రో చీఫ్ పేర్కొన్నారు. ఇక భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ మొత్తం జీడీపీలో 1.8 శాతంగా ఉంటుందని అంచనా. అంతరిక్ష రంగంలో మైనింగ్ రేర్ మెటల్స్, మినరల్స్, స్పేస్ రియల్ ఎస్టేట్, మేడిన్ స్పేస్ ప్రొడక్ట్స్ వంటి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.

# మధ్యప్రదేశ్‌లో సభ్య సమాజం తలదించుకునే ఘటన

### 12 ఏండ్ల బాలికపై ఓ కామాంధుడు అత్యాచారం

మధ్యప్రదేశ్‌లో సభ్య సమాజం తలదించుకునే ఘటన జరిగింది. ఓ కామాంధుడి కావరానికి బలైన పాప నరకం అనుభవించింది. రక్తమోడుతూ సాయం కోసం అర్థించినా.. ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. పైగా ఛీ పొమ్మంటూ వెళ్లగొట్టారు. చివరకు ఓ ఆశ్రమ నిర్వాహకుల పెద్ద మనసు తో హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతోంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉజ్జయినికి 15 కిలోమీటర్ల దూరంలోని బాద్‌నగర్ రోడ్డులో ఈ ఘటన జరిగింది. 12 ఏండ్ల బాలికపై ఓ కామాంధుడు అత్యాచారం చేశాడు. దీంతో తీవ్ర గాయాలపాలైన ఆ పాప జననాంగాల నుంచి రక్తం కారుతోంది. ఒంటిపై సరైన బట్టలు కూడా లేకుండా వీధుల్లో తిరుగుతూ కనిపించిన వారిని సాయం కోరింది. అయితే ఆ చిన్నారికి



సాయం చేసేందుకు ఎవరూ ముందుకురాలేదు. ఆ పాప ఇంటి బయట నిల్చున్న ఓ వ్యక్తి వద్దకు వెళ్లి సాయం కోరేందుకు ప్రయత్నించిం ది. అయితే సదరు వ్యక్తి ఏం జరిగిందో కూడా తెలుసుకోకుండా రక్తమోడుతున్న ఆ బాలికను ఛీదరించుకు న్నాడు. ఛీ పొమ్మంటూ వెళ్లగొట్టాడు. ఈ దృశ్యా లన్నీ అక్కడి సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. ఎవరిని అడిగినా సాయం చేయకపోవడంతో దిక్కుతోచని స్థితిలో సదరు బాలిక చివరకు ఓ ఆశ్రమానికి వెళ్లింది. ఆ పాప పరిస్థితి గమ నించిన ఆశ్రమ నిర్వాహకులు ఒంటిపై టవల్ కప్పి స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. ఆమెపై అత్యాచారం జరిగిందని డాక్టర్లు స్పష్టం చేశారు. అయితే గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆ పాపను ఇండోర్ హాస్పిటల్ కు పంపారు. ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఆస్పత్రి సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదుచేశారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఏర్పాటు చేశామని నిందితున్ని వీలైనంత తొందరగా పట్టుకుంటామని చెప్పారు. ఇదిలా ఉంటే బాధితురాలు తన పేరు, ఇంటి అడ్రస్ వివరాలు స్పష్టంగా చెప్పలేకపోతోంది. అమె యాస ఆధారంగా యూపీ ప్రయాగ్‌రాజ్ ప్రాంతానికి చెందిన బాలిక అయి ఉంటుందని భావిస్తున్నారు.

# మణిపూర్‌లో రెండో రోజూ కొనసాగుతున్న నిరసనలు



మణిపూర్‌లో రెండో రోజూ కొనసాగుతున్న నిరసనలు.. మరోసారి ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. మణిపూర్‌లో ఈ ఏడాది జూలైలో ఆచూకీ లేకుండా పోయిన మైతీ వర్గానికి చెందిన ఇద్దరు విద్యార్థులు చనిపోయినట్లు ఫొటోలు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. సాయుధ మూకల చేతిలో వారు హత్యకు గురైనట్లు తేలింది. వారి మృతదేహాల ఫొటోలు ఇంటర్నెట్‌పై ఆంక్షలు ఎత్తివేయడంతో వెలుగులోకి వచ్చాయి. దీంతో రాష్ట్రంలో ఒక్కసారిగా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. రాష్ట్రంలోని విద్యార్థులు ఘటనకు నిరసనగా మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. రాజధాని ఇంఫాల్‌లో వందలాది మంది విద్యార్థులు తమ నిరసనను కొనసాగిస్తున్నారు. బుధవారం తమ నిరసనలను కొనసాగించారు. ఇంఫాల్ వీధుల్లో విద్యార్థుల మృతికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు నిరసన కారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వారిపై లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో 50 మందికిపైగా విద్యార్థులకు గాయాలయ్యాయి. వారిని వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. మరోవైపు తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో మణిపూర్ ప్రభుత్వం మళ్లీ మొబైల్ ఇంటర్నెట్ సేవలపై నిషేధం విధించింది. అక్టోబర్ 1 వరకు ఆంక్షలు అమల్లో ఉండనున్నట్లు వెల్లడించింది. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## మణిపూర్‌లో పర్యటించేందుకు మోదీకి సమయం దొరకడం లేదు : జైరాం రమేశ్



147 రోజులుగా మణిపూర్ ప్రజలు బాధపడుతున్నారు. యావత్ దేశమంతా ఆ రాష్ట్రంలో జరిగిన ఘటనలను చూసి దిగ్భ్రాంతికి గురైంది. కానీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఒక్క రోజు టైం లేదా?.. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటిస్తున్న ప్రధాని.. మణిపూర్‌ను ఎందుకు విడిచిపెట్టారా? దేశంలో ఏం జరుగుతున్నా.. ప్రధాని మోదీ ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావట్లేదు" అంటూ ప్రధానిపై మండిపడ్డారు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు.

## పాకిస్తాన్లో బాంబు పేలుడు

**- 8మంది మృతి**



ఇస్లామాబాద్: పాకిస్తాన్లో బాంబు పేలుడు ధాటికి 8 మంది మరణించారు. రాకెట్ లాంచర్ మందుగుండుతో పిల్లలు ఆడుకుంటుండగా ఈ సంఘటన జరిగింది. సింధ్ ప్రావిన్సులో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. చనిపోయిన 8 మందిలో నలుగురు చిన్నారులు ఉన్నారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. కాష్మోర్-కందొకోట్ ఎస్ఎస్పీ రోహిల్ ఖోసా మాట్లాడుతూ.. పిల్లలు గ్రౌండ్లో ఆగుకుంటుండగా, రాకెట్ లాంచర్ షెల్ దొరికింది. దాన్ని ఇంటికి తీసుకువచ్చి, దాంతో ఆడుకుంటుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించిందని, ఒకే కుటుంబానికి చెందిన నలుగురు పిల్లలు, ఇద్దరు మహిళలు, ఒక వ్యక్తితో సహా 8 మంది మరణించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై విచారణ ప్రారంభించినట్లు పాక్ పోలీసులు తెలిపారు.

కాష్మోర్ జిల్లా కంద్కోట్ తహసీల్ పరిధిలోని జాంగీ సబ్జాయ్ గోత్ గ్రామంలో రాకెట్ లాంచర్ షెల్ ఎలా ఉందని సింధ్ ముఖ్యమంత్రి జస్టిస్ మక్బూల్ బకర్ అక్కడి పోలీస్ ఉన్నతాధికారులను నివేదిక కోరినట్లు డాన్ న్యూస్ నివేదించింది. ఈ ఘటనపై బకర్ విచారం వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతాలకు ఆయుధాలు ఎలా చేరాయని, ఏమైనా స్మగ్లింగ్ జరుగుతుందా..? అని అధికారులను ప్రశ్నించారు.

## నెల్సన్ మండేలా మనవరాలు మృతి

దక్షిణాఫ్రికాలో వర్ణ వివక్ష, జాత్యహంకారం కోసం పోరాడి ఆ దేశ మొదటి అధ్యక్షుడిగా ఎన్నికైన నెల్సన్ మండేలా మనవరాలు జోలేకా మండేలా (43) కన్నుమూశారు. ప్రముఖ రచయిత, ఉద్యమకారిణి కూడా అయిన జోలేకా.. రొమ్ము కేన్సర్తో బాధపడుతూ చిన్న వయసులోనే మృతి చెందారు. కేన్సర్ చికిత్స కోసం ఈ నెల 18న ఆమె ఆసుపత్రిలో చేరారు. ఈ క్రమంలో ఆరోగ్యం విషమించి సెప్టెంబర్ 25 (సోమవారం) సాయంత్రం ఆమె కన్నుమూసినట్టు వైద్యులు తెలిపారు. ఊపిరితిత్తులతోపాటు ఆమె శరీరంలోని కాలేయం, మెదడు, వెన్నుపాము వంటి ఇతర ప్రధాన భాగాలకు క్యాన్సర్ కణాలు వ్యాపించినట్టు పేర్కొన్నారు.

## ఫ్లాష్ మాబ్ తరహాలో అమెరికాలో యువకులు పలు దుకాణాలను లూటీ



ఫ్లాష్ మాబ్ తరహాలో వచ్చిన కొందరు యువకులు పలు దుకాణాలను లూటీ చేసిన ఘటన అమెరికాలో సంచలనం సృష్టించింది. మాస్కులు, ఫ్లాష్మాబ్లతో దుకాణాలకు వచ్చిన దాదాపు 100 మంది యువకులు భారీ దోపిడీకి పాల్పడ్డారు. ఫిలడెల్ఫియా సిటీ సెంటర్లో మంగళవారం ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసే దోపిడీ జరిగినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. డ్రైవర్ ఎడ్డీ ఇరిజారీ హత్య కేసులో ఫిలడెల్ఫియా పోలీసు అధికారిని నిర్దోషిగా విడుదల చేసినందుకు వ్యతిరేకంగా ఈ ఉదయం నగరంలో శాంతియుత నిరసన జరిగింది. దీంతో యువకులు ఫ్లాష్మాబ్లా షాపుల వద్దకు చేరుకున్నారు. కానీ దోపిడీకి పాల్పడిన యువకుడికి ఉదయం ఆందోళనకారులతో ఎలాంటి సంబంధం లేదని అధికారులు స్పష్టం చేశారు. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు సిటీ సెంటర్లోని యాపిల్ స్టోర్లో దోపిడీ జరిగింది. కొందరు యువకులు ఫోన్లు, ఐప్యాడ్లతో పారిపోతుండగా సిబ్బంది పట్టుకున్నారు. ఈ దోపిడీకి పాల్పడిన 20 మందిని ఇప్పటి వరకు అరెస్టు చేశారు. మిగతా వారి కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. యువత హింసతో తొమ్మిది దుకాణాలు మూతపడాల్సి వచ్చింది. దీంతో సిటీ సెంటర్లో భద్రతను పెంచినట్లు పోలీసులు తెలిపారు.

# కెనడాలో బరి తెగించిన ఖలిస్తానీ సిక్కులు



ఖలిస్తాన్ సానుభూతిపరుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వం ఉందని ఆరోపిస్తూ కెనడాలో భారత జెండాను సిక్కులు తీవ్రంగా అవమానిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. భారత జెండాను తగలబెట్టి, మోదీ దిష్టిబొమ్మకు చెప్పు దెబ్బలు వేసిన ఘటన మరువక ముందో మరో వీడియో వెలుగులోకి వచ్చింది. ఈ వీడియోలో ఖలిస్తాన్ మద్దతుదారులు భారత జెండాను బంతిలాగా చుట్టి ఫుట్ బాల్ ఆడుతున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై భారతీయులు మండిపడుతున్నారు.

## అమెరికా సైనికుడిని వెనక్కు పంపనున్న ఉత్తర కొరియా...!



ఉభయ కొరియాల మధ్య ఉన్న సంయుక్త గస్తీ నిర్వహణ ప్రాంతం నుంచి అక్రమంగా తమ దేశంలోకి ప్రవేశించిన అమెరికా సైనికుడు ట్రావిస్ టీ.కింగ్ పై ఉత్తరకొరియా చేసిన ఆసక్తికర ప్రకటన గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు ఆ సైనికుడిని తమ దేశం నుంచి బహిష్కరించాలని కిమ్ ప్రభుత్వం యోచిస్తోంది. ఆ సైనికుడిని పూర్తిస్థాయిలో విచారించారని ఉత్తర కొరియా అధికారిక వార్తా సంస్థ వెల్లడించింది. అయితే అతడిని ఎప్పుడు, ఎక్కడికి బహిష్కరిస్తారనే విషయాన్ని మాత్రం తెలియజేయలేదు. జులై 18వ తేదీన కొందరు సందర్శకుల బృందంతో కలిసి 23 ఏళ్ల ట్రావిస్ సంయుక్త గస్తీ ప్రాంతానికి చేరుకొన్నాడు. అక్కడి నుంచి అతడు ఉత్తరకొరియాలోకి ప్రవేశించాడు. అతడిని ఉత్తర కొరియా నుంచి విడిపించేందుకు ఐరాస కమాండ్ సాయంతో అమెరికా యత్నాలు చేస్తోంది. ఇంతలో ఉత్తర కొరియా ఆసక్తికర ప్రకటన చేసింది. అమెరికా సైన్యంలోని అమానవీయ ప్రవర్తన, జాతి వివక్ష కారణంగానే తాను సరిహద్దులు దాటి ఉత్తరకొరియాలోకి ప్రవేశించినట్లు కింగ్ చెప్పాడని పేర్కొంది. ట్రావిస్ ఉద్దేశపూర్వకంగానే ఉత్తరకొరియాలో నివసించేందుకు సరిహద్దులు దాటినట్లు ప్యాంగ్యాంగ్ దర్యాప్తు బృందాలు కూడా నిర్ధారించాయి. ఇప్పుడు అతడిని బహిష్కరించే పనిలో ఉంది.

## గూఢచారిని కరిచిన బైడెన్ పెంపుడు శునకం



అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పెంపుడు శునకం 'కమాండర్' అధ్యక్షుడి రక్షణ సిబ్బందిపై విరుచుకుపడుతోంది. తాజాగా యూనిఫార్మ్డ్ విభాగంలోని మహిళా అధికారిణిని కరిచింది. ప్రస్తుతం ఆమె శ్వేతసౌధానికి చెందిన మెడికల్ యూనిట్లో చికిత్స తీసుకుంటోంది. రక్షణ సిబ్బందిని కమాండర్ కరవడం ఈ ఏడాదిలో ఇది 11వ ఘటన కావడం గమనార్హం. బైడెన్కు చెందిన కమాండర్ 2022 అక్టోబరు నుంచి 2023 జనవరి మధ్య కనీసం పది సార్లు సీక్రెట్ సర్వీస్ అధికారులను కరిచింది. ఈ విషయాన్ని శ్వేత సౌధం కూడా అంగీకరించింది.

# గురుపత్వంత్ సింగ్ పన్నూపై కెనడాలో నిరసన



ఖలిస్థానీ టెర్రరిస్టు గురుపత్వంత్ సింగ్ పన్నూపై కెనడాలో నిరసన పెరుగుతోంది. అతడు హిందువులపై విద్వేషపూరిత ప్రసంగాలు చేయడంతో ది హిందూ ఫోరం కెనడా (హెచ్ఎఫ్సీ) మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడు కెనడాలో అడుగుపెట్టకుండా నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని కోరింది. అతడు భారతీయుల్లో భయాన్ని పెంచుతున్నాడని ఆరోపించింది. హెచ్ఎఫ్సీకి చెందిన లీగల్ కౌన్సిల్ పీటర్ థ్రోనింగ్ నిన్న దేశ ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ను కలిశారు. ఈ సందర్భంగా హెచ్ఎఫ్సీ ఆందోళనను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఇమ్మిగ్రేషన్ శాఖ తగిన దర్యాప్తు జరిపి పన్నూపై చర్యలు తీసుకోవాలని కోరారు. "గురుపత్వంత్సింగ్ పన్నూ అమెరికాకు చెందిన సిఖ్స్ ఫర్ జస్టిస్కు ప్రతినిధిగా ఉన్నారు. అతడు సిక్కులకు ప్రత్యేక దేశం కావాలని కోరుతున్నాడు. ఈ క్రమంలో అతడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై ప్రకటన విడుదల చేశాడు. ఇప్పటికే పన్నూ, అతడి గ్రూపుపై భారత ప్రభుత్వం ఉగ్రవాదులుగా ప్రకటించింది. అతడు హింసాత్మక వేర్పాటు వాదాన్ని ప్రోత్సహిస్తున్నాడు. అతడు ఇటీవల ప్రకటన చేసిన సమయంలో కెనడాలో ఉన్నాడా అనే విషయంపై దర్యాప్తు చేయాలి. ఆ సమయంలో ఇక్కడ ఉంటే తగిన చర్యలు తీసుకోవాలి. అతడిని కెనడాలోకి రాకుండా నిషేధించాలని హెచ్ఎఫ్సీ తరఫు పీటర్ కోరారు.

సిఖ్స్ ఫర్ జస్టిస్ (ఎస్జేఎఫ్) నేత గురుపత్వంత్ సింగ్ పన్నూపై ఇప్పటికే భారత్ కన్నెర్ర చేసింది. పంజాబ్లోని ఆ వేర్పాటువాద నేత ఆస్తులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) శనివారం జప్తు చేసింది. ఖలిస్థాన్ మద్దతుదారుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య అంశంపై కెనడాతో వివాదం రగులుతున్నవేళ.. సామాజిక మాధ్యమాల్లో హిందువులపై పన్ను తీవ్రస్థాయిలో రెచ్చిపోయాడు. కెనడా విడిచి వెళ్లాల్సిందిగా హెచ్చరికలు జారీ చేశాడు. మరో వీడియోలో కెనడాలోని భారత దౌత్య సిబ్బందిని కూడా బెదిరించాడు.

# ఇరాక్లో పెళ్లి వేడుకలో భారీ అగ్నిప్రమాదం

**- వధువరులతో సహా 100 మందికి పైగా మృతి, 150 మందికి గాయాలు**



ఇరాక్లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అల్-హమదనియాలోని ఓ పెళ్లి వేడుకలో అగ్నిప్రమాదం సంభవించి 100 మంది మరణించారు. 150 మందికిపైగా గాయాల య్యాయి. మృతుల్లో వధూవరులు కూడా ఉన్నారని అధి కారులు వెల్లడించారు. ఫంక్షన్ హాల్లో అగ్నిప్రమాదంగానే స్లాబ్ కుప్పకూ లిందని, డెకరేషన్ ఐటమ్స్ వల్ల వేగంగా మంటలు వ్యాపించాయన్నారు. ప్రమాద సమయంలో ఫంక్షన్ హాల్లో 1,000 మంది ఉన్నారని, సహాయక చర్య లు కొనసాగుతున్నాయని వివరించారు. వివాహ వేడుకల సందర్భంగా బాణసంచా కాల్చడంతో ఈ ప్రమాదం సంభవించిందని స్థానిక సివిల్ డిఫెన్స్ తెలిపింది. మంటలు చెలరేగిన వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక యంత్రాలు, అంబులెన్స్లు అక్కడికి చేరుకున్నాయి. ఫైర్ సిబ్బంది అప్పటికే కాలిపోయిన భవనం శిథిలాలపైకి ఎక్కి ప్రాణాలతో బయటపడిన వారి కోసం గాలిస్తున్నట్టు 'రాయిటర్స్' విడుదల చేసిన వీడియోలో కనిపిస్తున్నాయి. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7.45 గంటలకు భవనంలో ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఘటన జరిగిన సమయంలో అక్కడ వందలాది మంది ప్రజలు వివాహ వేడుకకు హాజరయ్యారని ఘటనా స్థలంలో ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి



ఉంది. హాల్ మొత్తాన్ని మంటలు కాల్చి బూడిద కుప్పగా మార్చేశాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఈ దురదృష్టకర ఘటన బారినపడిన వారికి సహాయ కార్యక్రమాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు ఆరోగ్యశాఖ అధికార ప్రతినిధి సైఫ్ అల్ బద్ర్ తెలిపారు. ప్రధానమంత్రి మహమ్మద్ షియా అల్ సుడానీ ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు.


చంద్రబాబు ఊపిరి,
ఆలోచనలో ఉంది ప్రజలే.
ప్రజలకు ఏం చేస్తే
మంచి జరుగుతుందో,
రాష్ట్రం ఎలా అభివృద్ధి
చేయాలి అని నిత్యం
ఆలోచిస్తారు.
యువతకు ఉద్యోగాలు
రావాలంటే రాష్ట్రానికి
ఏ పరిశ్రమ తీసుకొద్దామా
అని ఆలోచిస్తారు.
- నారా భువనేశ్వరి